

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 22, ఏప్రిల్ 2026 16 పేజీలు


### రామగుండం ఐసీడీఎస్‌లో

# ముదురుతున్న వివాదం

- సీడీపీఓ-టీచర్ల మధ్య పెరుగుతున్న విభేదాలు
- సస్పెన్షన్‌తో చెలరేగిన అసంతృప్తి
- రాజకీయ జోక్యంతో రోడ్డెక్కిన మహిళా సిబ్బంది
- పరస్పర ఫిర్యాదులతో ఉద్రిక్త పరిస్థితి



2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టులో అధికార యంత్రాంగం మరియు అంగన్వాడీ టీచర్ల మధ్య నెలకొన్న విభేదాలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. సీడీపీఓ, సెక్టార్ అధికారులతో టీచర్ల మధ్య సాగుతున్న అంతర్గత విభేదాలు ఇప్పుడు బహిరంగంగా మారి ప్రాజెక్టు వాతావరణాన్ని ఉద్రిక్తంగా మార్చాయి. ప్రాజెక్టు పరిధిలో సుమారు రెండు వందల అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, ఇటీవల అంగన్వాడీ టీచర్ స్వర్ణలత సస్పెన్షన్ వివాదానికి కేంద్రబిందువైంది. కొంతకాలంగా ఐసీడీఎస్‌లో జరుగుతున్న అక్రమాలపై స్వర్ణలతతో పాటు మరికొంతమంది టీచర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తమైంది.




2లో

## ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం




2లో

## ఐఐటి జేఈఈ(మెయిన్స్) ఫలితాలలో అల్ఫోర్స్‌కు ర్యాంకుల పంట









# ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఐఐటిజేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో జాతీయ స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారనీ విద్యాసంస్థల చైర్మెన్ చైర్మన్ రమేశ్ రెడ్డి తెలిపారు..మంగళవారం కరీంనగర్ శ్రీచైతన్య కళాశాలలో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు... అందులో యం.సిరిచందన 143వ ర్యాంకు, టి. సాయి సిరి 164, యం.శ్రీసంజన 1008, కె. అభినవ్ 1141, నిఖిల్ 2010, కీర్తన 5699, సిహెచ్ కీర్త న7074, యం. శ్రీరాంరెడ్డి 14515, భూక్య శ్రీవిద్య 15870, గుగ్లవత్ యోగేశ్వర్ 17557, గుగ్లవత్ పల్లవి 19745 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ పరీక్షకు హాజరు అయిన వారిలో 50శాతం మంది విద్యార్థులు ఐ.ఐ.టి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంలో శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించిందన్నారు. అనునిత్యం పర్యవేక్షణతో పాటు జేఈఈ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థైర్యం నింపడంతోనే ఇంతటి ఘన విజయం సాధించగలిగామన్నారు. శ్రీచైతన్య విద్యార్థులు ఐఐటి,మెయిన్స్ లో సీట్లు సాధించడంలో తమ సత్తా చాటారనీ తెలిపారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షలో కూడా జాతీయ స్థాయిలో విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటిలో సీట్లు సాధిస్తారని విశ్వసిస్తున్నామనీ తెలిపారు.. మెయిన్స్ 2026 లో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య అణిముత్యాలను,వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా




అభినందిస్తున్నానని అన్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరిని అడ్వాన్స్డ్ కు క్వాలిఫై అయ్యేలా తీర్చిదిద్దిన ఘనత శ్రీచైతన్యదే అన్నారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా,పరోక్షంగా తోడ్పడిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్,ఎజియం శ్రీనివాస్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## రామగుండం ఐసీడీఎస్‌లో

# ముదురుతున్న వివాదం

### సీడీపీఓ-టీచర్ల మధ్య పెరుగుతున్న విభేదాలు

### సస్పెన్షన్‌తో చెలరేగిన అసంతృప్తి

### రాజకీయ జోక్యంతో రోడ్డెక్కిన మహిళా సిబ్బంది

### పరస్పర ఫిర్యాదులతో ఉద్రిక్త పరిస్థితి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టులో అధికార యంత్రాంగం మరియు అంగన్వాడీ టీచర్ల మధ్య నెలకొన్న విభేదాలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. సీడీపీఓ, సెక్టార్ అధికారులతో టీచర్ల మధ్య సాగుతున్న అంతర్గత విభేదాలు ఇప్పుడు బహిరంగంగా మారి ప్రాజెక్టు వాతావరణాన్ని ఉద్రిక్తంగా మార్చాయి. ప్రాజెక్టు పరిధిలో సుమారు రెండు వందల అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, ఇటీవల అంగన్వాడీ టీచర్ స్వర్ణలత సస్పెన్షన్ వివాదానికి కేంద్రబిందువైంది. కొంతకాలంగా ఐసీడీఎస్‌లో జరుగుతున్న అక్రమాలపై స్వర్ణలతతో పాటు మరికొంతమంది టీచర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తమైంది. ఈ చర్యల నేపథ్యంలోనే సస్పెన్షన్ జరిగిందని, ఇది కక్షపూరిత చర్యేనని బాధితురాలి తరఫున టీచర్లు ఆరోపిస్తున్నారు. తప్పుడు నివేదికలతో జిల్లా అధికారులను తప్పుదోవ పట్టించారని, వ్యక్తిగత కారణాలతోనే చర్యలు తీసుకున్నారని వారు అంటున్నారు. ఈ విషయంపై న్యాయపరంగా పోరాడేందుకు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు సీడీపీఓ కూడా కొంతమంది టీచర్లతో కలిసి స్థానిక ఎమ్మెల్యేను కలిసి తమపై బెదిరింపులు వస్తున్నాయని ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలతో టీచర్ల మధ్య వర్గ విభేదాలు మరింత స్పష్టంగా బయటపడుతున్నాయి. ఒక వర్గం అధికారులకు మద్దతు ఇస్తుండగా, మరొక వర్గం వ్యతిరేకిస్తోంది. రాజకీయ జోక్యం కారణంగా సమస్య పరిష్కారం కాకుండా మరింత క్లిష్టతరంగా మారుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఐసీడీఎస్‌లో వసూళ్లపై వచ్చిన ఆరోపణలు కూడా వివాదానికి మరింత బలం చేకూర్చాయి. అయితే ఈ ఫిర్యాదులపై పై అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సమస్యను సమయానికి పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పారదర్శక విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే రామగుండం ఐసీడీఎస్‌లో నెలకొన్న ఈ వివాదం మరింత ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసే అవకాశం ఉందని భావిస్తున్నారు.




# ఐఐటి జేఈఈ (మెయిన్స్) ఫలితాలలో అల్ఫోర్స్‌కు ర్యాంకుల పంట

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఐఐటిజేఈఈ(మెయిన్స్) 2026 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కరీంనగర్ అల్ఫోర్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు... ఎం.శ్రీపార్టీష్ 29 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, సి.హెచ్. లక్ష్మీహాసిని 116, సి.హెచ్. పూర్ణచంద్ 138, ఎస్. వర్జినిరెడ్డి 211, ఎన్. రత్నప్రకాశ్ 239, పి. అక్షయ 250, ఎ. కీర్తన 274, యు. సిద్దీశ్వర్ 459, కె. ధనుష్ 556, కె.నచికేత్ 593, బి. లిఖిత్సాయి 737, యమ్. వశిష్ట 884, కె. ప్రజ్ఞాన్ 991, రెడ్డి శ్రీకర్ 1000 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత పెంచారన్నారు. 1000 లోపు 14 ర్యాంకులు, 2000 లోపు 18 ర్యాంకులు, 5000 లోపు 35 ర్యాంకులు సాధించగా, 450 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత సాధించడం విశేషమన్నారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందన్నారు. రాబోయే ఐఐటీ అడ్వాన్స్డ్ పరీక్షలో సైతం అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి, ప్రతిష్టాత్మక ఐఐటీలలో సీట్లు సాధిస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరము ఐఐటీ,నీట్, ఈఎపిసిఈటి పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను, తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాననీ తెలిపారు. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.






# డబుల్ బెడ్ రూంల వద్ద మౌలిక వసతులు కల్పిస్తాం

### -మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



డబుల్ బెడ్ రూంల వద్ద మౌలిక వసతులు కల్పిస్తామని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం కూనారం రోడ్డులో గల డబుల్ బెడ్ రూంల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నాయర్ అలీ, కౌన్సిలర్లు వెన్నం సుజాత, ఈర్ల స్వరూపలను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే విజయ రమణా రావు నాయకత్వంలో ఇప్పటికే చందపల్లి, రాంపల్లి డబుల్ బెడ్ రూంల వద్ద రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. శానిటేషన్ పనులు ఒకటి రెండు రోజుల్లో మొత్తం పూర్తి చేస్తామని, కరెంట్ పోల్స్, వీధిదీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే పెండింగ్ లో ఉన్న ఇంటర్నల్ రోడ్లు కూడా పూర్తి చేస్తామని నూగిల్ల మల్లయ్య పేర్కొన్నారు. ఇక్కడ నివసిస్తున్న నిరుపేద కుటుంబాలు ఇంత పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూంల నిర్వహణ కమిటీ అధ్యక్షులు సిరిశెట్టి శ్రీనివాస్, వడ్డే సంపత్, ఉప అధ్యక్షులు గడ్డం రవి, జీడీ కిరణ్, సెక్రటరీ మిట్టపల్లి శ్రీనివాస్, గౌరవ సభ్యులు సాబీర్ పాషా, అజ్మత్, లక్ష్మణ్, కనకయ్య, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### -రైతులు వాణిజ్య పంటలసాగుపై దృష్టి సారించాలి

### -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





రైతుల ఆర్థిక అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..మంగళవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం కోనరావుపేట మండల కేంద్రంలో జరిగిన ఎల్లమ్మ సిద్దోగంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా నిలుస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో త్వరలోనే రైతు విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా రైతులకు భూసార పరీక్షలు అందుబాటులో ఉండి, ఏ నేలల్లో ఏ పంట వేయాలని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరగా గ్రేడ్ ఏ రకానికి రూ.2389 చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్దపీట వేస్తూ నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మెరుగైన విత్తనాలను అందిస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా రైతులకు ఒకేసారి రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామని వెల్లడించారు. పంటపొలాలు ఎండిపోకుండా ఉండేందుకు ఎల్లంపల్లి నీటిని మూడు సార్లు విడుదల చేసినట్లు చెప్పారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, వారు పండించిన పంటలను చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. అవసరమైతే జిల్లా కేంద్రంలోని గోదాములను వినియోగిస్తామని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.ఇక రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని అన్నారు.. మన ప్రాంతంలోనీ రైతులకు సిద్దిపేట నర్మెట్ట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు..రైతులు వాణిజ్య పంటల వైపు మళ్లాలన్నారు.ఆయిల్ ఫామ్ సాగు చేయడం వలన రైతులకు కోతుల బెడద అకాల వర్షాల వడగళ్ల బెడద ఉండదని తెలిపారు.. రైతులో మారుతున్న కాలానికి అనుగుణంగా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ,ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సివిల్ సప్లై అధికారులు, ఏఎంసీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,డైరెక్టర్లు వెంకన్న, మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ లో గుండెపోటుతో రిటైర్డ్ ఉద్యోగి కవ్వ రాజిరెడ్డి (74) అనే వ్యక్తి మృతి చెందాడు. శంకరపట్నం మండలం ఎరుకలగూడెంకు చెందిన కవ్వ రాజిరెడ్డి ఉద్యోగరీత్యా మంచిర్యాలలో నివసిస్తున్నారు. ఓ కేసు విషయంలో మంగళవారం హుజురాబాద్ కోర్టులో హాజరై తిరిగి వెళ్లడానికి హుజురాబాద్ బస్టాండ్‌లో బస్సు ఎక్కగానే ఆయనకు గుండెపోటు వచ్చింది. వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు కలరు.

# రిటైర్డ్ మాథ్స్ టీచర్ మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ లోని గవర్నమెంట్ హైస్కూల్ లో మాథ్స్ టీచర్ గా చాలా కాలం పని చేసిన పలికె ఉపేందర్ రెడ్డి (రిటైర్డ్ మాథ్స్ టీచర్) మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ లో మృతి చెందినట్లు ఉపాధ్యాయ వర్గాల ద్వారా తెలిసింది. వీరు గవర్నమెంట్ హైస్కూల్ మాథ్స్ టీచర్ గా చాలా కాలం పనిచేసి హుజురాబాద్ ప్రాంతములో మంచి మాథ్స్ టీచర్ గా పేరు పొందారు. అనేక మంది విద్యార్థులకు అభిమాన టీచర్ గా ఆరాధించబడగా సర్వీస్ చివరి కాలములో హన్మకొండ లో రిటైర్డ్ అయ్యారు. అంత్యక్రియలు రేపు మధ్యాహ్నము హన్మకొండలో జరుగునని కుటుంబ సభ్యులు తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకుడు, ఆయన శిష్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తలారి రాణి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మండలములోని అవునూర్,తుర్కపల్లె,రామలక్ష్మణ పల్లె గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి చేతుల మీదుగా మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ కోటగిరి ఏ శ్వర్య,ఉప సర్పంచ్ పాక రామస్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేలుముల రామిరెడ్డి,గుండం నర్సయ్య,ఉపసర్పంచ్ ఫోరం ల అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి,కొండము రామ్ రెడ్డి, మిర్యాల్ కార్ శ్రీనివాస్,నాగరాజు,మండల వ్యవసాయ అధికారి అనుష,ఏఇఓ అనుష రెడ్డి,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

వెల్గటూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో వెల్గటూర్ మండలం రాజక్క పల్లి గ్రామానికి చెందిన కుసనపల్లి శ్రీను పార్ట్ సర్వ్యాట్ గురై మంగళవారం మృతి చెందాడు ఉదయం 8 గంటల సమయంలో కూలి పనికి వెళ్లడానికి ముందు అన్నం తినడానికి ఇంట్లో కూర్చొని ఫ్యాన్ స్విచ్ ఆన్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు ప్రమాదానికి గురై కిందపడిపో యినాడు వెంటనే కుటుంబ సభ్యులు గమనించి అంబులెన్స్ ద్వారా జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు మృతుడి భార్య కుసన్ పెల్లి మల్లవ్వ చిన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వెల్గటూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## దట్నూర్ గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం

### -యువకుడి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని దట్నూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్యాల మండలం బలవంతపూర్ గ్రామానికి చెందిన శ్రీ చరణ్ (15) దుర్మరణం చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రోజున విద్యుత్ ద్విచక్ర వాహనంపై పెగడపల్లి నుండి దట్నూర్ వైపు వెళ్తున్న సమయంలో దట్నూర్ గ్రామ శివారులోని మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పింది. దీంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో శ్రీ చరణ్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద తీవ్రత కారణంగా అతను ఘటన స్థలంలోనే మృతి చెందాడు.మంగళవారం అటుగా వెళ్లిన రైతులు ప్రమాదాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

## మద్యం పిచ్చితో తండ్రి వేధింపులు

### -విసిగిపోయి ఇటుకతో కొట్టి చంపిన కుమారుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మద్యం పిచ్చితో తండ్రి చేస్తున్న వేధింపులు భరించలేక కుమారుడే కన్నతండ్రిని ఇటుకతో కొట్టి చంపిన ఘటన మంగళవారం పెద్దపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. పెద్దపల్లి సీఐ కొండపాక ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన సయ్యద్ జుబేర్ లారీ క్లీనర్‌గా పనిచేసేవాడు. జుబేర్‌కు ఇద్దరు భార్యలు కాగా, మొదటి భార్యకు విడాకులు ఇచ్చి ఆమె సోదరినే రెండో వివాహం చేసుకున్నాడు. అందరూ కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. జుబేర్ పిల్లలు కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అయితే జుబేర్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై పనికి వెళ్లడం మానేయడమే కాకుండా, పిల్లలు కష్టపడి సంపాదించిన డబ్బులను కూడా మద్యం కోసం ఇవ్వాలని నిత్యం వేధిస్తూ హింసించేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మళ్లీ డబ్బుల విషయంలో తండ్రీకొడుకుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ జరిగింది. ఆగ్రహానికి లోనైన జుబేర్ కుమారుడు క్షణికావేశంలో ఇటుకతో తండ్రి తలపై బలంగా కొట్టాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో జుబేర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్సై జలగం లక్ష్మణరావు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోద

## పేకాట రాయుళ్ల అరెస్ట్

### సుమారు 7 లక్షల నగదు స్వాధీనం

### 17 మందిపై కేసు నమోదు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుభాష్ నగర్లో ఒక ఇంటిలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 17 మంది పట్టుబడ్డారు. ఇందులో కరీంనగర్ సిరిసిల్ల హనుమకొండ జిల్లాలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన నిందితుల వద్ద నుండి రూ 6,74,280 నగదు,16 మొబైల్ ఫోన్లు,2 బైకులు,2 కార్లుసీజ్ చేసినట్లు ఇన్స్పెక్టర్ తిరుమల్ తెలిపారు.

కోరుట్ల వార్త

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** మే నెల ఒకటో తారీకు నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే పండుగ సందర్భంగా ఏఐటి యుసి అరుణ పథకాన్ని ఎర్రజెండా లను ఎగరవేసి కార్మికుల హక్కులను సంక్షేమాన్ని వ్యతిరేక విధానాలను కార్మిక వర్గానికి వివరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపునిచ్చారు మంగళవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని ఏఐటీయూసీ సి ప్రభాకర్ భవన్లో ఏఐటియుసి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఏఐటియుసి కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి టేకుమల్ల సమ్మయ్య లు మాట్లాడుతూ ఆగస్టు నెలలో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ఏఐటీయూసీ జిల్లా మహాసభలు జూలై చివరి వరకు జరపాలని కోరారు. వచ్చేనెల మే 1న కార్మిక దినోత్సవం మే డే ను కార్మిక అడ్డాలో పట్టణ మండల జిల్లా కేంద్రంలో అరుణ పతాకాలు ఎగురవేసి ఘనంగా అమర వీరులను స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస పెన్షన్ 5000 రూపాయలు అమలు చేయాలని అమలు చేయాలని, ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎం డి ముక్రం, ములుగురి హనుమంతు, పిడుగురాళ్ల భూమేశ్వర్, ఎండి ఉస్మాన్, కొంక భాగ్యలక్ష్మి, సంగం పద్మ, కూడా సరస్వతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ నియామకం





**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో కో ఆప్షన్ ఎన్నిక మున్సిపల్ చైర్మన్ వసంత గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. కో ఆప్షన్ సభ్యులుగా గుండోజి శ్రీనివాస్, బొడ్డూరి సతీష్ కుమార్, సంగ మాలతి లింగం, అస్మా శాహిస్తా హలో కో ఆప్షన్లుగా ఎన్నిక కాగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గడి బురుజుల భూముల పరిరక్షణకు బిజెపి నిరసన



**కోరుట్ల, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశానికి ముందు కోరుట్ల పట్టణంలోని గడి బురుజులు, కోరుట్ల పట్టణ చారిత్రక కట్టడాలను కాపాడుకొనుటకు, పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గరలోని స్థలంలో అక్రమంగా వేసిన 5000 గజాలకు హౌస్ నెంబర్ 1 1 63 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని కోరుట్ల పట్టణ ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని, అనుమతులు లేకుండా భూమిని వి ఎల్ టి చేసి దానికి హౌస్ నెంబర్ వేయించి అక్రమార్కులకు అప్పచెప్పడం వెనుక కోరుట్ల మున్సిపాలిటీ అధికారుల హస్తం ఉందని వెంటనే వారిని సస్పెండ్ చేయాలని నిరసన చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి కౌన్సిలర్లు తిరుమల వాసు, రుద్ర సుజాత, కలాల రాధా సాయి చందు, సారపాక రమేష్, రమాదేవి, గుర్రవత్ శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, మాజీ కౌన్సిలర్స్ మాడవేణి నరేష్, పెండం గణేష్,+తులసి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు మ్యాకల గణేష్, గుద్దేటి రాజేందర్, ఉరుమడ్ల బ్రహ్మం, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సోరు పాక రమేష్, యువ మోర్చా అధ్యక్షులు కలల సాయిచంద్, దమ్మ సంతోష్, రాగంశెట్టి సాయికృష్ణ, తైదాల ప్రశాంత్, బల్కి ప్రేమ్ సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి జీనియస్‌లో ప్రీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**కోరుట్ల, టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ చౌకి మాట్లాడుతూవిద్యార్థులకు చదువులపై ఆసక్తిని పెంచడమే కాకుండా వారిలో మరింత సృజనాత్మకత పెంపొందించడానికి, ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీలో ప్రవేశిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌను టోపీలు ధరించి సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధ చౌకి, చిన్నారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన ప్రచార రథం ప్రారంభం.



**మేడిపల్లి : ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఈనెల 25 న జరిగే మండల హిందూ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ప్రచార రథాన్ని ప్రారంభించారు. మెడిపెల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మండల ఆడపడుచులు 25 సాయంత్రం జరిగే కార్యక్రమం లో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు..

## తహశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకుల నిరసన



**తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

తక్షణమే ధాన్యంతో పాటు మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. గత పది రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులు ఆరబోసి ఉండగా ప్రభుత్వం నేటి వరకు ఖాళీ సంచులు పంపకపోగా, పంపిన కేంద్రాల్లో కూడా ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా రైతులకు మాజీ ఎమ్మెల్యే సండ్ర సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఎండిన వరి కంకులు కూడా తహశీల్దార్‌కు చూపించి నిరసన తెలిపారు.

## విజయభానును సన్మానించిన సండ్ర

**తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా చరిత్రలో సిబిఎస్ఈ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంక్ సాధించిన రెడ్డెం విజయభానును మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సన్మానించారు. మంగళవారం నారాయణరెడ్డి ఇంటికి వెళ్ళి విజయభానును సన్మానించి, సత్కరించారు. గ్రామీణ ప్రాంతంలో జన్మించిన విజయభాను తల్లిదండ్రుల సహకారంతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితం సాధించడం పట్ల సండ్రతో పాటు పలువురు అభినందించారు. ఈ కార్రక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, డి. వెంకటాలాల్, కర్నాటి లక్ష్మారెడ్డి, తూము శ్రీనివాసరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, గుండ్ల నాగయ్యలు సండ్ర వెంట పాల్గొన్నారు.

**రామిరెడ్డిని పరామర్శించిన సండ్ర....**

ఇటీవల వైద్య పరీక్షల అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పినపాక మాజీ సర్పంచ్ వజ్రాల రామిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శించారు. వేసవిలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



## కోరుట్ల పట్టణంలో బడిబాట

**కోరుట్ల అర్బన్ , ప్రభాతవార్త :**



జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శిక్షణ తరగతులను పర్యవేక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపే లక్ష్యంగా చేపట్టిన ఖిబడిబాటఖి పోస్టర్‌ను డీఈఓ గారు ఆవిష్కరించారు. ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, అక్కడ కల్పిస్తున్న కార్పొరేట్ స్థాయి వసతులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థినుల భద్రత, పాఠశాల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన సిసి కెమెరాల వ్యవస్థను ప్రారంభించారు. సాంకేతికతను వినియోగించుకోవడం వల్ల పాఠశాల నిర్వహణ మరింత పారదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఖిజనాభా గణన 2027ఖి ఫీల్డ్ ట్రైనర్ల శిక్షణా తరగతులను తనిఖీ చేశారు. గణన ప్రక్రియలో ఎటువంటి తప్పులు దొర్లకుండా, యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ట్రైనర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి. నరేషం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్, నోడల్ ఆఫీసర్ ఎం. చంద్రశేఖర్, జనాభా గణన ఫీల్డ్ ట్రైనర్లు ఎస్.పూర్ణచందర్, ఎస్.రాజేష్, ఎన్.రాజ్ కిరణ్, ఏ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియను రెండు వారాలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతిలతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ప్రారంభమవుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో ఓటరును 2002 సంవత్సరం ఓటరు జాబితాకు మ్యాపింగ్ చేసి భారత ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా మ్యాపింగ్



చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియను వేగంగా చేయడంలో పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విఓఎలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసే మ్యాపింగ్ ప్రక్రియను శత శాతం పూర్తి చేయాలని తెలిపారు. ప్రతిరోజు మాపింగ్ ప్రక్రియపై పురోగతి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, విఓఎలు, సూపర్వైజర్లు, సెర్ప్ ఎపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయ అధికారులు

**నిర్మల్, జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**



మంగళవారం నిర్మల్ కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ ఈవీఎం రాష్ట్ర నోడల్ అధికారి బి. హరిసింగ్ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా గోదాంలో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్ అవుట్‌వర్డ్ రిజిస్టర్లు, విజిటర్స్ రిజిస్టర్ తదితర రికార్డులను తనిఖీ చేసి సక్రమంగా నిర్వహిస్తున్నారా అని పరిశీలించారు. గోదాం పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును, వాటి రికార్డింగ్ బ్యాకప్‌ను స్వయంగా చెక్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని, 24 గంటల పాటు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తగా అగ్నిమాపక పరికరాలను ఎల్లప్పుడూ అందుబాటులో, పనిచేసే స్థితిలో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. నిబంధనల ప్రకారం గోదాం తలుపులకు సీళ్లు, తాళాలు సరిగా ఉన్నాయో లేదో కూడా అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, సంబంధిత అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీతో పాటు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు. పారదర్శకత కోసం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కూడా ఆహ్వానించగా, బిజెపి నుంచి కోరిపల్లి శ్రవణ్ రెడ్డి, టీడీపీ నుంచి సిరికొండ రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి హైదర్, ఎంఐఎం నుంచి మజార్, ముజాయిద్ అలీ తదితరులు హాజరై తనిఖీ ప్రక్రియను పరిశీలించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### -పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం.పి. కార్యాలయంలో ఏర్పాటుచేసన ప్రజా వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం ఇతర సమస్యలపై తెలియజేసినట్లయితే అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా 75 లక్షల మంది రైతుల కొరకు 6 వేల కోట్ల రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, రైతు



సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతు అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రాణించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం అమృత్ భారత్ పథకంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, రైల్వే శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ జీనియస్ ప్లే స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

స్థానిక అడ్డగుంటపల్లిలోని ఎస్ఎస్ బ్యాంకెట్ హాల్‌లో శ్రీ లిటిల్ జీనియస్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాల భవితవ్యాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, పిల్లలలో మంచి విలువలు, జ్ఞానం పెంపొందించడంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యాభ్యాసంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి, పాఠశాల చైర్మన్ రేణుకుంట్ల తిరుపతి పాల్గొన్నారు. చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. సుమారు 200 మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయండి.. బిల్లులు పొందండి

### -జిల్లా హౌసింగ్ పీడీ రాజేశ్వర్

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**



మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ గృహ నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి, ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా హౌసింగ్ పీడీ రాజేశ్వర్ ఆదేశించారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి, అప్పన్నపేట, గోపయ్యపల్లి, కనగర్తి, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ రాజేశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ నిబంధనలను సరళం చేసిందని, దీనిని లబ్ధిదారులు గమనించాలని సూచించారు. ఇంటి బయటి ప్లాస్టరింగ్ పనులు పూర్తి చేసి, ప్రధాన తలుపులు బిగించి, బయటి గోడలకు రంగులు వేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేసుకుంటే చివరి బిల్లు పొందే అవకాశం ఉందని వివరించారు. ఇల్లు నివాసయోగ్యంగా ఉంటే చాలని, పనులు పూర్తి చేసిన వారికి వెంటనే బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. నిర్మాణాలు ఆలస్యమైతే లబ్ధిదారులే ఇబ్బందులు పడతారని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ పరమా చారి, ఏఈ రహమాన్, పంచాయతీ కార్యదర్శులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

### - అమ్మవారిని దర్శించుకున్న 40వేల మంది భక్తులు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. దాదాపు 40వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఈనెల 24న జాబ్ మేళా

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఈ నెల 24న జాబ్ మేళా నిర్వహిస్తోంది. ఈ మేరకు జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.సత్యమ్మ ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌కు చెందిన కృషి విగ్యాన్ సంస్థలో ఖాళీగా ఉన్న సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఫీల్డ్ డెవలప్మెంట్, హెచ్ఆర్ విభాగాల్లో నియామకాలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఉద్యోగాలకు సంబంధించి విద్యార్హతలు, వేతన వివరాలు ఈ విధంగా ఉన్నాయి 60 సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు పదవ తరగతి, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు. వీరికి నెలకు 9,000 రూపాయల నుండి 15,000 రూపాయల వరకు వేతనంతో పాటు అదనపు ప్రోత్సాహకాలు ఉంటాయి. ఫీల్డ్ డెవలప్మెంట్ విభాగంలోని 4 పోస్టులకు బి.ఎస్సీ అగ్రికల్చర్ చేసిన వారు, హెచ్ఆర్ విభాగంలోని 2 పోస్టులకు ఎంబీఏ చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి నెలకు 10,000 రూపాయల నుండి 16,000 వరకు జీతం చెల్లిస్తారు. 18 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు గల యువతీ యువకులు ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చు. ఎంపికైన అభ్యర్థులు జగిత్యాల, కోరుట్ల, గొల్లపల్లి, మెట్‌పల్లి, చొప్పదండి వంటి ప్రాంతాల్లో పని చేయాల్సి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 24వ తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని రెండో అంతస్తులో గల రూమ్ నెంబర్ 217లో హాజరు అవ్వాలని హాజరయ్యే విద్యార్థులు తమ విద్యార్హత పత్రాలు, కుల ధృవీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్ కార్డుతో నేరుగా హాజరుకావాలని అధికారులు సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు

## విజయవంతమైన స్వచ్ఛంద రక్తదాన శిబిరం

## ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

## అభాగ్యులకు బిర్యానీ ప్యాకెట్ల వితరణ



**మెట్ పల్లి డివిజన్ , ప్రభాతవార్త :** నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలోని రాద్యా బ్లడ్ బ్యాంక్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందులో పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కడ చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీతో కలిసి పలువురు అభాగ్యులకు బిర్యానీ పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, నాయకులు నల్ల వెంకటేష్, చెట్లపల్లి దేవేందర్ గౌడ్, కాస రాజన్న, రమేషన్న, యువ నాయకులు సోమిడి ప్రశాంత్, మారంపల్లి రోషన్, బొండెల మినాంక్, జంగం మున్నా, పొట్ట ఆదర్శ్, దిలారి లక్ష్మీ నరసింహ, హర్ష రాజ్, కల్లెడ జీవన్, బాద రాజు, మణి సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి అక్రమ రిజిస్ట్రేషన్ విషయమై ధర్నా

మల్లాపూర్, ప్రభాత వార్త:





మల్లాపూర్ మండలం మొగిలిపేట కు చెందిన మంగళారపు గంగారాం అనే వ్యక్తి బ్రతికి ఉండగానే విరసత్ ద్వారా ఇతరుల పేరట అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడిన మల్లాపూర్ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. బాధితుడి పట్టా పాసుబుక్ క్రాఫ్ లోన్ నిమిత్తం బ్యాంకు లో ఉండగానే అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిందని బాధితుడు తహసీల్దార్ కార్యాలయంలో, కలెక్టర్ కార్యాలయంలో డివిజనల్ కార్యాలయల్లో ఎన్ని వినతిపత్రాలు ఇచ్చిన న్యాయం జరగకపోవడంతో బాధితుడు నాయి బ్రాహ్మణ సామజిక వర్గనికి చెందిన ప్రజల మద్దతుతో మల్లాపూర్ రెవెన్యూ కార్యాలయం యెదుట ఆమరణ నిరాహార దీక్ష కు దిగినట్లు తెలిపారు.

# ప్రజా దర్బార్ హామీకి కార్యరూపం

### మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ.

### రాయినిగూడెం, దో మేడ గ్రామాలకు చెందిన 25 మంది మహిళలకు లబ్ధి....మంత్రి సీతక్క.




ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు మంత్రి సీతక్క కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.మంగళవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో రాయినిగూడెం గ్రామానికి చెందిన పది మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., దాత చంద్రమోళితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ శనివారం ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో స్థానిక మహిళలు తమ సమస్యను విన్నవించారని తెలిపారు. కుట్టు మిషన్ నేర్చుకున్నప్పటికీ మిషన్లు లేకపోవడంతో ఉపాధి పొందలేక ఇబ్బంది పడుతున్నామని, కుట్టు మిషన్లు అందిస్తే ఉపాధి దొరుకుతుందని వారు కోరారని చెప్పారు.వెంటనే స్పందించిన మంత్రి సీతక్క రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహాయ సహకారంతో రాయినిగూడెం గ్రామానికి చెందిన పది మంది మహిళలకు, మంగపేట మండలం దోమేడ గ్రామానికి చెందిన 15 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించడంతో పాటు మహిళల స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు విస్తరాకుల తయారీ యంత్రాలు, గ్లాసుల తయారీ యంత్రాలు, కుట్టు మిషన్లు వంటివి దాతల సహకారంతో అందిస్తున్నామని వివరించారు.సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి కుట్టు మిషన్లను విరాళంగా అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధి చంద్రమోళి, ఇతర దాతలకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీడబ్ల్యూఓ ప్రేమలత, రోటరీ క్లబ్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రీత నందన్ మృతి బాధాకరం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల కేంద్రానికి చెందిన ఇరుగు శ్రావణ్‌మమత ల 4సంవత్సరాల కుమారుడు అశ్రీత్ నందన్ పసి బాలుడు అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని,ఈ ఘటన ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేసిందని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోరిక కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కిరణ్ స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఈరుగు శ్రావణ్ ఇంటికి వెళ్లి బాలుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. ఇంకా జీవితాన్ని సరిగా చూడకముందే నందన్ ఈ లోకాన్ని విడిచిపెట్టడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.విషాదంలో మునిగిపోయిన చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించిన ఆయన, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కన్నబిడ్డను కోల్పోవడం ఎంతటి వేదనో మాటల్లో చెప్పలేం. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలి. మీకు మేమంతా అండగా ఉంటాం” అంటూ భరోసా ఇచ్చారు.బాధలో ఉన్న ఆ కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబంలో ఉన్న ఇద్దరు కుమార్తెలలో ఒక్కరికి 10వ తరగతి వరకు తన విద్యా సంస్థ లో పూర్తి ఉచిత విద్యను అందిస్తానని హామీ ఇచ్చారు.వారి భవిష్యత్తుకు తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ ఘటనకు కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయక చిన్నారి ప్రాణం తీసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్ట కూడదని, వారికి కఠిన శిక్ష పడాలని అన్నారు. బాలు ఆత్మకు శాంతి చేకూరాలని, తల్లి దండ్రులకు ఈ దుఃఖాన్ని భరించే మనోధైర్యం ప్రసా దించాలని పోరిక కిరణ్ కుమార్ ప్రార్థించారు. అదేవిధంగా ఎన్టీఆర్ కాలనిలో నంబురి శేషమ్మ 80సం“ ఇటీవలే మరణించగా ఆమెకు నివాళులర్పించారు వారి కుటుంబానికి 2 వేల రూపాయల సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహ నాయక్, గ్రామ అధ్యక్షుడు అక్కినపల్లి రమేష్, మాజీ సర్పంచ్ భూక్య దేవనాయక్, వార్డ్ మెంబర్ అజ్మీరా స్వ ప్నసీనియర్ నాయకులు పెండం హేమాద్రి, బొల్లం శివ,కంపాటి వెంకట కృష్ణ, మునగాల వెంకన్న, కీర్తి రవి, ఇంద్ర రెడ్డి, లింగ రెడ్డి,సాదిక్, అమరారపు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి ని కలిసిన కూన గోవర్ధన్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



నూతనంగా రాజ్యసభ సభ్యుడిగా నియమితులైన వేం నరేందర్ రెడ్డి ను మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ హైదరాబాద్ లో మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతుల అభివృద్ధి అవసరమని, ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక టాయిలెట్లు, రైతులు మరియు వ్యాపారుల సౌకర్యార్థం ప్లాట్‌ఫారమ్‌లు, సెడ్లు నిర్మించాలని కోరారు. అలాగే మార్కెట్ కార్యాలయానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ భేటీలో కూన సాయితేజతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వెంకటాపురం ప్రభాత వార్త,



వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన పాయం రమణ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2,11,500 విలువగల చెక్కులను ఆరుగురు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా పాయం రమణ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదలకు,కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వాళ్లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు,ములుగు జిల్లా కార్యనిర్వాహక సభ్యులు మద్దుకూరి ప్రసాద్,మంచర్ల బిక్షపతి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్..

**మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 21,** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషనను వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్సీ సిరిశెట్టి సంకీర్త్ మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. అలాగే స్టేషన్లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ కు, వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా “వన మహోత్సవం“ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ తనిఖీ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం. ప్రధాన లక్ష్యమని ఎస్పీ అన్నారు. ఆయన వెంది డిఎస్సీ సంపద్రావు, సీఐ మల్లేష్, ఎస్సై సురేష్ సిబ్బంది పాల్గొన్నారు...

## కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం పలు గ్రామాలలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ మంగళవారం ప్రారంభించారు. తహసిల్దార్ మారుతి రెడ్డితో కలిసి మండల పరిధిలోని గోరంటాల, మల్లు పల్లి, నాగంపేట, ముస్తఫా నగర్, కొత్తపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని



వసతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో ఆయా గ్రామాల సర్పంచ్ లతో పాటు నాయకులు పర్ష హనుమాన్లు, కొమిరిశెట్టి తిరుపతి, కొమిరి శెట్టి లక్ష్మణ్, మూల రామచంద్రారెడ్డి లతోపాటు ఐకెపి, సింగిల్ విండో సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో సృజనాత్మక వెలికితీతకే పోటీలు

**తంగళ్లపల్లి,ప్రభాతవార్త.**

.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికితీతకే పోటీలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పీఎం శ్రీ విద్యాలయంలో విద్యార్థులకు క్విజ్, డిబేట్, చిత్రలేఖనం తదితర పోటీలు మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ముందుగా విద్యార్థుల పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి.. అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారని, జూన్ 12 వ తేదీ వరకు 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని తెలిపారు. . సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కిచెన్, స్కూల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామని పేర్కొన్నారు. టాలెంట్ హంట్ లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి.. వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. అన్ని విద్యాలయాలకు కావాల్సిన మరమ్మత్తుల వివరాలు సేకరించి.. ప్రభుత్వానికి



పంపుతామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచిందని, అన్ని విద్యాలయాల్లో కామన్ డైట్ మెనూ అమలు చేస్తుందని వెల్లడించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి పుస్తకాలతో పాటు దిన పత్రికలు, కథల పుస్తకాలు చదవాలని సూచించారు. ఆటలు లేదా ఏదైనా ఒక రంగంలో బాగా సాధన చేసి.. రాణించాలని పేర్కొన్నారు. పరిసరాల పై అవగాహన ఉండాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని సూచించారు. విలువైన సమయం వృథా చేయవద్దని వివరించారు. విద్యార్థులు అందరూ ఏ నేపథ్యం నుంచి వచ్చినా కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్షీ ్మరాజం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్పుద్దిన్, గురుకులాల డీసీఓ థెరిస్సా, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్షీ ్మనారాయణ, సర్పంచ్ సిలివేరి లావణ్య, ప్రిన్సిపాల్ బీ పద్మ

# సిరిసిల్ల వార్త

## ప్రణాళిక ప్రకారం పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



: పోటీ పరీక్షలకు ప్రణాళిక ప్రకారం సిద్దం కావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు యువత, అభ్యర్థులు సిద్ధమవుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడారు. విద్యార్హతలు, ఏ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్నారు , ఏ ఏ పుస్తకాలు చదువుతున్నారు , ఆరా తీశారు. రోజా ఎంత మంది లైబ్రరీకి వస్తారని గ్రంథాలయ అధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులు ప్రణాళిక ప్రకారం ప్రతి అంశం క్షుణ్ణంగా చదవాలని సూచించారు. కరెంట్ అఫైర్స , ఇతర అన్ని అంశాలపై మంచి అవగాహనతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఎస్సీ ఈఆర్టీ పుస్తకాలు కూడా రిఫరెన్స్ గా తీసుకోవాలని సూచించారు

## అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని వల్లంపట్ల, ముస్కానిపేట,గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోతల్లులకు మిల్లెట్స్ పై అవగాహన కల్పించారు.స్థానికంగా లభించే పోషక ఆహారము తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీచర్లు చిత్ర రేఖ,దొడ్ల రేఖ,సామ విజయ,వాణి,సావనపెల్లి విజయ,ఆశా కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు

## శివాలయములో బ్రహ్మోత్సవాలు

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



ముస్తాబాద్ బ్రహ్మసూత్ర లింగ శివాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ద్వితీయ రోజు గణపతి నవగ్రహ హోమం నిర్వహించారు.అనంతరం ధాన్యదివాసం పుష్పదివాసం నిర్వర్తించారు.ఈ కార్యక్రమములో ఆలయ ధర్మకర్త మఠం చంద్రమోళి పంతులు,ప్రభాకర్ పంతులు,ఆలయ కమిటీ చైర్మన్ కొండ యాదగిరి గౌడ్,ఉపాధ్యక్షులు శేఖర్,శ్రీనివాస్,గంధ సత్యం,పార్వతి రాజు,బండి శ్రీనివాస్,పార్వతి నవీన్,దబ్బెడ దేవేందర్,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,అన్నమయ్య,రాజం కృష్ణ మూర్తి,చందా విజయకుమార్,దశెట్టి రమేష్,తదితరులు పాల్గొన్నారు

## హిందూ ధర్మాన్ని కాపాడే భాద్యత మనదే

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ శ్రీశ్రీశ్రీ పర బ్రహ్మ నందగిరి స్వామీజీ పిలుపునిచ్చారు.మండల కేంద్రములో మంగళవారం జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ప్రతి హిందువు హిందూలాగానే జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్ది శ్రీవాణి,ఉప మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి,సర్పంచులు రాజు, లావణ్య,రజిత,ప్రముఖులు ఆంజనేయులు, శ్రీనివాస్,రాంకిషన్, కిషన్ ఆయా గ్రామాల హిందూ బంధువులు పాల్గొన్నారు

## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**వేములవాడ, ప్రభాతవార్త:**

రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సిఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని అన్నారు. రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ చేశామని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు 500 బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, పండించిన పంటలు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అత్యవసరం అయితే జిల్లా కేంద్రంలో గోదాములు వినియోగించుకుంటామని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ఆరంభం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని జంగం రెడ్డిపల్లె,రేపాక గ్రామాలలోమంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సర్పంచులు సునీత, మల్లేశం ఆధ్వర్యంలో కేంద్రాలను ప్రారంభించారు.కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్,ఐరెడ్డి సురేందర్ రెడ్డి,తాట్ల వీరేశం,సి ఈ వో రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ కోదాని మహేష్,తోట గుణవర్ధన్,రొండ్ల రాంరెడ్డి,నర్ర తిరుపతి రెడ్డి పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**




మండలములోని అనంతారం గ్రామములో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టామని ఏ ఈ నగేష్ తెలిపారు. గ్రామ సర్పంచ్ వొళ్ళాల రజిత అధ్యక్షతన గ్రామములో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలించి,వినియోగదారుల వద్దకు వెళ్లి సమస్య గూర్చి తెలుసుకున్నారు.తక్కువ వోల్టేజ్,బిల్లులు,లూజ్ వైర్లు వంటి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలోలైన్ మెన్లు,హెల్పర్లు,రైతులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిపై జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బీఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో చేర్చడం, మరణించిన వారు మరియు డూప్లికేట్ ఎంట్రీలను తొలగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే, ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువ



ఓటర్లను ప్రోత్సహించాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా కృషి చేయాలని జిల్లాలో 100 శాతం ఓటరు నమోదు కావాలని సంబంధిత అధికారులను బి ఎల్ వో లను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, బి ఎల్వోలు, జిపివోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ , విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు. పోస్టర్‌లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలు, సందేశాలు, అలాగే సేంద్రీయ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి సూచనలు ప్రతిబింబించబడ్డాయి. ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ప్రజల్లో చైతన్యం పెంచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

### జగిత్యాలలో సంబరాలతో అంబరాన్నంటిన జ్యోతి హై స్కూల్

## ఐఐటి అకాడమీ ఆవిష్కార్ 2K26 వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ వారి ఆవిష్కర్ 2026 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ శ్రీమతి మంజుల రమాదేవి, పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు , జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్ రావు, గ్యాన్ డైరెక్టర్స్ మోనిక హరిచరణ్ రావు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని తో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ " మన జీవితంలో విజయాన్ని సాధించాలంటే అత్యంత ముఖ్యమైన లక్షణం ఆత్మవిశ్వాసం. మన మీద మనకు నమ్మకం ఉంటే ఏ పని అయినా సాధించగలం. మనలో చాలా మంది "నేను చేయలేను" అనే భావనతోనే వెనుకడుగు వేస్తారు. కానీ మనం గుర్తు పెట్టుకోవాల్సింది ఒకటే నేను చేయగలను" అనే నమ్మకం ఉంటే, అసాధ్యం కూడా సాధ్యమవుతుంది. ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తి ఎప్పుడూ భయపడడు. అతను తన తప్పుల నుంచి నేర్చుకుంటాడు, మరింత బలంగా ముందుకు సాగుతాడు. ఓటమి వచ్చినప్పుడు నిరుత్సాహపడకండి. అది మనకు ఒక పాఠం మాత్రమే. ప్రతి ఓటమి మన విజయానికి దగ్గర చేస్తుంది., మనలోని బలాలను గుర్తించాలి, బలహీనతలను సరిదిద్దుకోవాలి. ప్రతి రోజు చిన్న చిన్న లక్ష్యాలను పెట్టుకుని వాటిని సాధిస్తూ ముందుకు సాగాలి అని అన్నారు. యువత వివిధ బాధ్యతాయుతమైన పనులు చేపట్టి అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు . ప్రతి విద్యార్థి తాను అనుకున్న ఆశయాలు సాధించి ఆదర్శంగా ఉండాలని సెల్ఫోన్లకు , ఇతర వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని అని అన్నారు . ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన టెక్నాలజీ పరంగా విషయాలను తెలుసుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాలు, చాలా అవసరమని మరియు ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల నృత్యాలు నాటికలు ప్రేక్షకులను అల్లరించాయి. సీత రాముల కళ్యాణం నృత్యం ప్రత్యేకంగా ఆకట్టుకున్నది .ఇతిహాసాల గురించి తెలిపే కాళీమాత, నరసింహ అవతారం నాటిక , మహా భారత్ , గణేష్ వందనం , దేశభక్తిని కలిగించే విధంగా ఆపరేషన్ సింధూర్ ఆర్మీ సాంగ్, పల్లె వాతావరణన్ని తెలిపే పాట, తెలంగాణ పండుగల ప్రాముఖ్యత , క్రికెట్ థీమ్, హారర్, సే నో డ్రగ్స్, ప్రకృతి గొప్పతనన్ని తెలిపే విధంగా చేసిన నృత్యాలు చూపరులను ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, జే . హరి చరణ్ రావు, మంజుల రమాదేవి ,మోనిక రావు, రజిత , అజిత , సుమన్ రావు , ఉపాధ్యాయ బృందం ,తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిజీ ఉద్యమ కారుల గుర్తింపు కోసం కమిటీ వేయడం హర్షనీయం

### -టిజీ అమరవీరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షులు సతీష్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ అమరవీరుల కుటుంబాలను, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం మంచి పరిణామని తెలంగాణ అమరవీరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చిర్ర సతీష్ కుమార్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిధానం చేసుకున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ప్రకటించారని, అప్పుడు 589 మందిని గుర్తించి వారికి రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు ఉద్యోగాలను సైతం ఇచ్చిందని సతీష్ కుమార్ గుర్తు చేశారు. మిగిలిన కురటుంబాలను గుర్తించి వారిని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసే దిశలో అడుగులు వేస్తూ సీనియర్ నేతలైన కేశవ రావు చైర్మన్ గా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రొఫేసర్ కోదండరాం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ సభ్యులతో ప్రభుత్వం ఒక కమిటీని వేయడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో అమర వీరుల కుటుంబాలు, ఉద్యమ కారుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని సతీష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# జగిత్యాల వార్త



### యాసంగి 2025-26 వరిధాన్య సేకరణ ప్రక్రియను

## పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



యాసంగి వరి ధాన్య సేకరణ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ఖిరాఖి మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో యాసంగి 202526 వరిధాన్య సేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా మరియు వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత సంబంధిత అధికారులను మరియు రైస్ మిల్లర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూయాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు మరియు దిగుమతుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని, లారీల అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం లారీలు నిల్వలు పేరుకుపోకుండా ఉండాలంటే సరిపడా సంఖ్యలో హమాలీలను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. రబీ 2024-25 ఖరీఫ్ 2025-26 ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వరిధాన్యం చేరే వరకు పౌర సరఫరా నాయబ్ తహశీల్దారులు మరియు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు, జీపివో లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, రైస్ మిల్లర్లు మరియు ట్రాన్స్ పోర్టర్ లు సమన్వయం చేసుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా మరియు వేగవంతంగా అయ్యేలా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) జితేంద్ర ప్రసాద్, నాయబ్ తహశీల్దారులు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు మరియు జిల్లాలోని రైస్ మిల్లర్లు. మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శంకరాచార్య జయంతి ఉత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి లో అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శంకర జయంతి ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ వీధి హరిహరాలయం నుండి శంకరాచార్య చిత్రపటాలతో మంగళ వాద్యాలతో .శోభాయాత్ర నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానము ధ్యాన మందిరంలో శంకరాచార్య జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో స్వామివారి చిత్రపటాన్ని ఆసీనులు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం .జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి గణపతి పూజ, రుద్ర అభిషేకం ప్రత్యేక పూజలను సభాపతి తిగుళ్ల విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది భజ గోవింద శ్లోకాలను పఠించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ బాధ్యులు సభాపతి సూర్యనారాయణ శర్మ, మోతె ఉమాకాంత్ శర్మ, మేడిపల్లి శ్రీనివాస శర్మ, రుద్రాంగి గోపాలకృష్ణ శర్మ, మహాదేవ శర్మ సిరిసిల్ల రాజేంద్ర శర్మ, శ్రీధర గణపతి శర్మ, మృత్యుంజయం మోతె రవీందర్ శర్మ, సముద్రాల వేణుగోపాల చారి, సంఘనపట్ల నరేందర్ శర్మ, గుండయ్య సామాజిక కార్యకర్త రామచంద్రం తదితరులు పాల్గొన్నారు



## డయాబెటిస్ బాధితుల్లో పెరుగుతున్న పీఏడీ ముప్పుయశోద హాస్పిటల్ డాక్టర్ ప్రభాకర్

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

మధుమేహం(డయాబెటిస్)ఉన్న వారిలో కాళ్లకు రక్తప్రసరణ తగ్గే పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) వేగంగా విస్తరిస్తోందని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ డీ. ప్రభాకర్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పీఏడీ కారణంగా కాళ్లు, పాదాలకు రక్తాన్ని చేరవేసే నాళాలు ఇరుకుగా మారడం లేదా పూర్తిగా మూసుకుపోవడం జరుగుతుందని వివరించారు. చిన్న గాయాలు కూడా తీవ్రమైన పుండ్లుగా మారి ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయన్నారు.నరాల బలహీనత వల్ల కొందరికి నొప్పి తెలియదు, ఇది పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తుందన్నారు. సకాలంలో గుర్తించకపోతే కాలు తీసివేయాల్సిన పరిస్థితి రావచ్చునీ పేర్కొన్నారు. నడిచేటప్పుడు కాళ్లలో విపరీతమైన నొప్పి రావడం, త్వరగా అలసిపోవడం,పాదాలు ఎప్పుడూ చల్లగా ఉండటం,కాళ్ల వేళ్లు నల్లబడటం



లేదా గోళ్లు రంగు మారడం,ఎంత కాలానికీ మానని పుండ్లు ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులనీ సంప్రదించాలన్నారు.. .ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని భయపడాల్సిన పని లేదని భరోసా ఇచ్చారు.రక్తపోటు పరీక్షలు,డాప్లర్ స్కాన్ ద్వారా సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించ వచ్చున్నారు.రక్తంలో చక్కెర స్థాయిలను కట్టుదిట్టంగా ఉంచుకోవాలన్నారు. ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండాలనీ తెలిపారు.సాధారణ మందులతో పాటు, అవసరమైతే యాంజియోప్లాస్టీ వంటి పద్ధతుల ద్వారా రక్తప్రసరణను పునరుద్ధరించవచ్చునీ అన్నారు.రోగుల సౌకర్యార్థం ప్రతి నెల మూడవ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరీంనగర్‌లోని యశోద మెడికల్ సెంటర్లో తన ఓపీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఎలక్ట్రిక్ వాహనాల పంపిణీలో.. వింత రాజకీయం..

**తోపులాట.. ఉద్రిక్తత.. ప్రోటోకాల్ అంటూ ఒకరు.. అధికార పార్టీ అంటూ మరొకరు..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:;;*

యావత్తు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్-సిర్సపల్లి మధ్యన ఏర్పాటు కాబోతున్న డంపింగ్ యార్డుపై సర్వత్ర అయ్యో పాపం.. హుజురాబాద్ ప్రజల ప్రాణాలు.. ఏమికానున్నాయో.. అంటూ హుజురాబాద్ సానుభూతి పవనాలు వీస్తుండగా, ఇక్కడ మాత్రం అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీల మధ్య వింత రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం వాహనాలను మంజూరు చేసింది. దానికి సంబంధించిన జిల్లా అధికారి అడకత్తెరలో పోకచెక్కలాగా, నలుగుతూ అటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని, ఇటు హుజురాబాద్ నియోజకవర్గ అధికార కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబును ఆహ్వానించారు. వారివురితో పాటు వారి వారి అనుచరగణాలు పెద్ద మొత్తంలోనే తరలివచ్చారు. హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్న సిటీ సెంట్రల్ హాల్‌లో ఒక అంతస్తులో ప్రభుత్వ కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ మొదటి అంతస్తులో ఏర్పాటు చేయగా, గ్రౌండ్ ఫ్లోర్‌లో దివ్యాంగులకు వాహనాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి ఒక పక్క ఎమ్మెల్యే, ఆయన అనుచరగణం, మరోపక్క నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్, ఆయన అనుచరగణం హజరైయ్యారు. ఇంత వరకు భాగానే ఉంది. రాజకీయాలలో శాశ్వత శత్రువులు గానీ, శాశ్వత మిత్రులుగానీ ఉండరు అనే పచ్చి నిజాన్ని ఇరు పార్టీల నాయకులు చాలా కాలం తర్వాత ఒకరికొరు తారాస పడడం ఒకరికరు మందలించుకుని కరచలనం చేసుకోవడం ఇరు వర్గాల అనుచరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఇంతలో ఎమైందో ఏమో.. పంపిణీ కార్యక్రమం షురుఅవుతున్న వేళ ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు జై కాంగ్రెస్,.. జై జై కాంగ్రెస్.. ప్రణవ్ బాబు నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ ఒక వైపు.. మరో వైపు జై బిఆర్ఎస్.. జై జై బిఆర్ఎస్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. అన్న నినాదాలతో సిటీ ఫంక్షన్ హాల్ తీవ్ర ఉద్రిక్తతలకు నెలవుగా మారింది. ఈ పరిస్థితుల్లో అక్కడ ఉన్న పోలీసులు, అధికారులు ఏం చేయాలో.. దిక్కుతోచని స్థితిలో కొద్దిసేపు కొట్టుమిట్టాడారు. అప్పటికే నినాదాలతో గందరగోళ వాతవారణం ఏర్పడి తోపులాట చేసుకుంది. పరిస్థితి చేయి దాటిపోకుండా అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకులను బయటకు పంపివేయడంతో పరిస్థితి కొంత మేరకు చక్కబడింది. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు వారి అనుచర గణంతో హుజురాబాద్ ప్రజలు డంపింగ్ యార్డు రద్దుకై నెలరోజులుగా మండుతున్న ఎండల్లో దీక్షలు చేస్తూ అన్ని రాజకీయ పార్టీల నేతల సహాకారం కోరుతూ, సబ్బండ వర్గాల ప్రజలు గగ్గొలు పెడుతుంటే.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆదిపత్యపోరు కోసం వికలాంగుల ముందు రాజకీయ పార్టీల నేతలు, వారి అనుచరగణం ఒకరికొకరు నినాదాలు చేసుకోవడం ప్రజలు వింత వింతగా చెప్పుకుంటున్నారు. ఇది ఏ వర్గానికి కూడా మంచి సాంప్రదాయం కాదని హుజురాబాద్ పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. హుజురాబాద్ ప్రజల ప్రాణాల మీద రెండు రాజకీయ పార్టీల నేతలకు పట్టింపు ఉంటే.. వారు నిత్యం ప్రజలతో నిరాహారదీక్షల్లో పాల్గొని ప్రజాస్వామ్య పద్దతిలో దీక్షలు కొనసాగిస్తున్న ప్రజలకు సంఘీభావం తెలిపి, ఐకమత్యంగా ఉండి, రాజకీయ పరపతిని ఉపయోగించి, డంపింగ్ యార్డు నిర్మాణం రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి జివో విడుదల చేయాలని హుజురాబాద్ పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ మంతాజ్ అలీ జావిద్, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, పర్శురాం రావు, సందమల్ల బాబు, పొనగంటి రాములతో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరైయ్యారు.

**ప్రోటోకాల్ ఉల్లంఘన అంటూ.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆగ్రహం..**

సృష్టిలో గుడ్డివాని కావల్సింది.. రెండు కళ్లు, అంతేకానీ, ఎవరిచ్చారు.. ఎవరు తెచ్చారు.. అన్న ఆలోచన అప్పుడేరాదు.. ఆ సంతోషంలో వికలాంగులు సర్కార్ ఇచ్చిన వాహనాలను సంబురంగా తీసుకుని దేవుడి పూజల కోసం వెళ్తుంటే.. రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ప్రోటోకాల్ అంటూ.. అధికార పార్టీ అంటూ.. ఆయా పార్టీల అనుచరగణం ముందు అధికార యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేయడం వారిని చులకనగా మాట్లాడడం ఎవరికి కూడా మంచిదికాదు. ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడైన, ఎక్కడైన, ఏ రాష్ట్రంలోనైన అధికారంలో ఏ ప్రభుత్వం ఉంటే.. ఆ ప్రభుత్వానికి అనువుగా ఉండి, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను దాదాపుగా ప్రోటోకాల్ నిబంధనలకు లోబడే నిర్వహిస్తుంటారు. ఎక్కడైన చిన్న చితక పొరపాటు జరిగితే పెద్ద మనస్సుతో గుండెల్లో పెట్టుకోవల్సిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు మొదట వారు సైతం మొదట ప్రజల్లో ఒక భాగమేనన్న విషయాన్ని వారు గమనించాలి. అంతేకానీ, ప్రతి చిన్న విషయంలో అధికార పార్టీ అయిన, ప్రతిపక్ష పార్టీ అయిన వారు మెదిలేతీరు ప్రజల మన్నలను పొందేవిధంగా ఉండాలే తప్ప.. యజమానిలా వ్యవహరించే తీరు అంతమంచిది కాదని, హుజురాబాద్ పట్టణ ప్రజలు రెండు రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికి ప్రభుత్వ అధికారులు పోలీసుల హైటెన్షన్ వారు పడ్డ ఆందోళన చూస్తున్న వారికి సబబుగా అనిపించలేదు. ఇప్పటికైన హుజురాబాద్



నియోజకవర్గంలో గత 79సంవత్సరాలుగా ప్రజల ఓట్లను ఆశించిన, ప్రజల ఓట్లతో గెలుపొందిన అన్ని రాజకీయ పార్టీల నేతలు కలిసికట్టుగా ముందుకు వచ్చి, అంబేద్కర్ సాక్షిగా 30రోజులుగా మండుటెండల్లో మాడిపోతున్న వారి ప్రాణాలను మీ అందరిపై ఉందన్న విషయాన్ని గుర్తించి తక్షణమే డంపింగ్ యార్డు నిర్మాణాన్ని రద్దు చేయాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కరీంనగర్ వార్త

## రేణిగుంట లో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

మండలంలోని రేణిగుంట గ్రామం లో మంగళ వారం ఉపాధి హామీ



పనుల్లో భాగంగా కొత్తగా మంజూరు అయిన ఫీడర్ కెనాల్ పనులను సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ప్రాంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీలు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఉదయం 6:30 గంటలకు నుంచి 19:30 వరకు పనులు ముగించుకొని వెళ్లాలని కోరారు.గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అవకాషాన్ని సద్వినియోగం చేసుకొని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉపాధి కూలీలుపాల్గొన్నారు.

## పచ్చునూర్ లో ఉచిత కంటి వైద్య పరీక్షలు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండలంలోని పచ్చునూరు గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పార్నంది కేశవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పాల్గొని వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పార్నంది కేశవ్ మాట్లాడుతూ చొప్పదండి కి చెందిన శ్రీ కనకదుర్గ విజన్ ఐ కేర్ సెంటర్ వారు గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ముడగాని అనిల్ గౌడ్, డి ఓ ఏ డాక్టర్ ఏ. పాండురంగం, వార్డు సభ్యులు పిట్టల మల్లేశం, రాజేందర్, సుమలత, పంచాయతీ కార్యదర్శి జయరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**-- ప్రభుత్వానికి 24 గంటల డెడ్ లైన్**

**-- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రతిపాదించిన డంపింగ్ యార్డును తక్షణమే రద్దు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. డంపింగ్ యార్డ్ రద్దుపై ప్రభుత్వం నుంచి 24 గంటల్లోగా స్పష్టమైన ప్రకటన రావాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. నెల రోజులుగా ప్రజలు రోడ్లెక్కి నిరసనలు తెలుపుతున్నా, జేఏసి ఆధ్వర్యంలో దీక్షలు చేస్తున్నా ప్రభుత్వానికి వినిపించడం లేదా...? హుజురాబాద్ ప్రజలపై ఎందుకింత కక్ష..? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తన మొండి వైఖరి వీడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజలను గోసపెడుతున్నాయని దుయ్యబట్టారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తూ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వంతో ఎందుకు రద్దు ప్రకటన చేయించడం లేదని నిలదీశారు. అధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా మారి తప్పుడు నివేదికలు ఇచ్చారని ఆరోపించారు. హుజురాబాద్ ప్రజల జీవితాలతో చెలగాటమాడితే బిజెపి చూస్తూ ఊరుకోదని, ప్రభుత్వం మెడలు వంచైనా డంపింగ్ యార్డును రద్దు చేయిస్తామని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పారిపెల్లి కొండాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు కొలగాని రాజు, దొంతరవేన రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, బత్తిని నరేష్, ర్యాకం శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు గుర్రాల నిర్మలాదేవి, సీనియర్ నాయకులు పుప్పాల రఘు, రావుల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, సుమలత, పంజాల మనోజ్, లక్ష్మి దుర్గ, సర్పంచులు ఉప్పు మహేష్, భాషబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ కమిటీ ...ప్రధానకార్యదర్శిగ వావిలీల.

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలము కిష్టం పేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వావిలీల సత్యనారాయణ ను మంగళవారం జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమిస్తూ పార్టీ వర్గాలు ఉత్తర్వు లు జారీ చేశాయి.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీ అభివృద్ధికి అందిస్తున్న సేవలను గుర్తించి, పార్టీ నాయకత్వం నాకు ఈ బాధ్యతను అప్పగించిందన్నారు. నా నియామకం పట్ల హర్షం చేస్తున్నన్నారు.నా నియామకానికి కృషిచేసిన నియోజక వర్గ ఇంఛార్జ్ ఒడితల ప్రణవ్,జిల్లా,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మడిపల్లి నూతన మజీద్ కమిటీ ఎన్నిక...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

మడిపల్లి గ్రామ అలంగీర్ మసీదు దర్గా నూతన కమిటీని మంగళవారం ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ రజాక్,



ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ సాదిక్, కోశాధికారిగా మహమ్మద్ రజాక్, కార్యదర్శిగా మహమ్మద్ రియాజ్ లను మడిపల్లి గ్రామ ముస్లిం సోదరులు ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికల పరిశీలకులుగా మహమ్మద్ అంకుష్ వ్యవహరించారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు అధికారంలో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ జలాలుద్దీన్, కుల పెద్దలు మహమ్మద్ యాకూబ్, అజ్మీర్, జహంగీర్, ఫయాజ్, ఫారూఖ్, సద్దాన్, చాంద్ పాషా, రహమాన్, అల్లావుద్దీన్, యాకూబ్, సల్మాన్, అజ్మత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సగర భగీరథ మహర్షి జయంతిని విజయవంతం చేయాలి.

**వీణవంక , ప్రభాత వార్త:**



ఈ నెల 23న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సగర భగీరథ మహర్షి జయంతిని సగర కులబాంధవుల తో కలిసి నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ మంగళ వారం కోరాడు.జయంతి అన్ని వర్గాల వారికి తెలిసేందుకు కరపత్రాలపంపిణీ ,వాల్ పోస్ట రు లు వేసినట్లు వి అరిచారు.

## ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నర్సింహులపేట,ఏప్రిల్21 ప్రభాతవార్త**

ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ మిడతపల్లి శ్రీలత అన్నారు.మంగళవారం మండలంలోని వస్తంతండా సర్పంచ్ లూనావత్ జ్యోతితో కలిసి అంగన్వాడి కేంద్రాన్ని ఆమె సందర్శించారు.విద్యార్థుల హాజరు పట్టికను రిజిస్టర్,పోషకాహార పంపిణీ రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే పౌష్టికారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్,ఆయా,గర్భిణీలు ఉన్నారు.

## జనగణన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

సెన్సెస్ 2027 జన గణనకు సంబంధించి ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లకు ఏప్రిల్ 19, 20, 21 తేదీలలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొట్టమొదటిసారిగా డిజిటల్ విధానంలో జరుగుతున్న జనాభా గణన హెచ్ ఎల్ ఓ ఆప్ ద్వారా ఇండ్ల గణన ఏ




విధంగా చేయాలి? దాంట్లో 33 ప్రశ్నలకు గాను ఏ విధంగా యాప్ లో నమోదు చేయాలి అనే వివరాల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు ఆ ఇంట్లో ఉన్నవారు తగిన విధంగా సమాధానాలు తెలియజేయవలసిందిగా ప్రతి ఇంటి వారికి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.ఆ ఇంటి యొక్క నివాస స్థితిగతులు వాళ్ళు త్రాగే నీరు, తినేటటువంటి ఆహారము, రేడియో, టెలివిజన్, ఇంటర్నెట్ ఇంటి స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయి అనే అంశాల మీద క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ జనాభా గణనలో మొట్టమొదటిసారిగా స్వీయ గణనను ప్రవేశ పెట్టడం జరిగిందని ఏ కుటుంబం వారు వారికి సంబంధించిన విషయాలను వారే నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ భాస్కర్, ఎంపీఎస్ఓ తాళ్లపల్లి రమేష్, ఫీల్డ్ ట్రైనర్లు తోట వేణుగోపాల్, దేవోజు నాగరాజు మండల గిర్దావర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## దుబ్బ మల్లన్న ఆలయ కమిటీ చైర్మెన్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ

### హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

అత్యంత మహిమ కలిగిన పుణ్యక్షేత్రంగా దుబ్బ మల్లికార్జున స్వామి దేవాలయం విరాజిల్లుతుందని,దుబ్బ మల్లన్న దేవస్థాన ఆలయ అభివృద్ధికి



కట్టుబడి ఉన్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు దుబ్బ మల్లన్న ఆలయ కమిటీ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆలయ చైర్మెన్ ముద్దమల్ల రవీందర్,కమిటీ సభ్యులను హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## డంపింగ్ యార్డు రద్దుపై మున్సిపల్ యం.డి.కి కాంగ్రెస్ నేత ప్రణవ్ వినతి..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

హైదరాబాద్లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీదేవిని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కలిశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పరిధిలోని సిర్సపల్లి ప్రాంతంలో ప్రతిపాదిత వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్పై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్లాంట్ను వేరే ప్రాంతానికి తరలించే అవకాశాలపై చర్యలు తీసుకోవాలని ప్రణవ్ వినతి పత్రం సమర్పించారు. దీనిపై ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీదేవి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సిర్సపల్లి ప్రాంతంలో నివాసాలకు సమీపంలో ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఈ అంశంపై త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి తెలియజేయనున్నట్లు ప్రణవ్ పేర్కొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా... మొలుగూరి సదయ్య...

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ప్రకటించడం జరిగింది. మంగళవారం నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో మోలు గూరి సదయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మొదటగా కాంగ్రెస్ బీఫామ్ ద్వారా2004 సంవత్సరంలో మోతుకు లగూడెంలో ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీలో నా ప్రస్తావన మొదలు పెట్టడం జరిగిందన్నారు.



తాను గతంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించడం జరిగిందని, ఆ సేవలను పార్టీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నా నియామకం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబులకు, మా జమ్మికుంట పట్టణ, మండల ముఖ్య నాయకులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమోషన్లతో కూడిన బదిలీలు చేపట్టాలి..

### పీఆర్ టి.ఎస్ జిల్లా అధ్యక్షులు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ పీఆర్.టి.యు. జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు పంజాల కృష్ణమూర్తి అధ్యక్షతన జమ్మికుంట మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మంగళవారం ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ ప్రమోషన్లతో కూడిన బదిలీలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న డి.ఎ. వెంటనే విడుదల చేయాలని, మెరుగైన పిఆర్సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెన్సెస్ 2027 శిక్షణ తరగతులను ఉదయం 8 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. మండల కార్యవర్గ సమావేశంలో జమ్మికుంట మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా ప్రాథమికోన్నత పాఠశాల మాచినపల్లి లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న చంద్రగిరి ప్రవీణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాకాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిప్పని వెంకట్రాజం, రాజేంద్ర కుమార్, ఇల్లందకుంట మండల శాఖ అధ్యక్షులు జయప్రకాష్, మండల శాఖ మాజీ ప్రధాన కార్యదర్శి మ్యాకలరామ్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు



# సుల్తానాబాద్ అభివృద్ధియే ధ్యేయం

### రూ.12 కోట్లతో మినీ ట్యాంక్ బండ్‌కు శంకుస్థాపన
### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణరావు

**సుల్తానాబాద్,ప్రభాతవార్త :**

సుల్తానాబాద్ పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. పట్టణంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న చెరువు అభివృద్ధి పనులు పూర్తయితే సుల్తానాబాద్‌తో పాటు పరిసర గ్రామాల పంట పొలాలకు ఆయకట్టు స్థిరీకరణ పెరుగుతుందని తెలిపారు. చెరువు కట్ట అభివృద్ధి వల్ల రవాణా సౌకర్యం కూడా మెరుగుపడుతుందని చెప్పారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా అదనంగా రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు.ఇప్పటికే పట్టణంలోని ప్రధాన రహదారులను విస్తరించి సీసీ రోడ్లుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తయినట్టు, వాటిని త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. మార్కండేయ కాలనీ, శ్రీరాములపల్లి గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు.అమృత్2 పథకం కింద రక్షి త మంచినీటి సరఫరాను



విస్తరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లకు కొత్త భవనాలు నిర్మించనున్నట్లు చెప్పారు.తాను శివపల్లి గ్రామంలో జన్మించినప్పటికీ సుల్తానాబాద్‌లోనే పెరిగానని, అందుకే ఈ పట్టణంపై ప్రత్యేక మమకారం ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి నిరక్ష్యానికి గురైందని విమర్శించారు.తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలను నెరవేర్చిన తర్వాతే ఓట్లు అడుగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్ గాదాసు మంజుల, గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్, కౌన్సిలర్లు,తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పన్నాల రాములు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## నిరసన దీక్షకు దిగివచ్చిన అధికార యంత్రాంగం

### బిజెపి రామగుండం ఇన్‌చార్జీ కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన దీక్ష ఫలించిందని బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు చేపట్టిన నిరసనలకు స్పందన లభించిందని, నిరసనను గుర్తించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, తక్షణమే రామగుండం ఎంఆరఓను నియమిస్తూ ఈ నెల 15న ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో కందుల సంధ్యారాణి పార్టీ నాయకులతో కలిసి ఎంఆరఓ కార్యాలయాన్ని సందర్శించి, కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌కు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే సైతం అధికారులపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పని చేయాలని కందుల సంధ్యారాణి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సులవ లక్ష్మీ నరసయ్య, పద్మ, తడగొండ నరసయ్య, గుండబోయిన భూమయ్య, బోడకుంటి సుభాష్, కొమ్ము గట్టయ్య, ఊరగొండ అపర్ణ, వెల్తూరి సరిత, రాజయ్య, అంకరి భరత్, ఇరుగురాల శివకుమార్, శారదా, బియ్యాల మహేందర్, మాడ ప్రభాకర్ రెడ్డి, జక్కన బాలు, జక్కుల పద్మ, బూడిద హర్ష, శిలారపు కళ్యాణ్, బండారి శాం పటేల్, శంకర్, తిరుమల పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలల్లో స్నాతకోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థల్లో మంగళవారం స్నాతకోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో యుకేజీ, 5వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు శ్రీకారం చుట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సంస్థల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రయాణంలో గ్రాడ్యుయేషన్ డే ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం ఎంతో కీలకమని తెలిపారు.విద్యార్థులు పాటలు, నృత్యాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన చిన్నారులకు పురస్కారాలు అందజేశారు.చివరగా అకాడమిక్ ప్రిన్సిపల్ రామకృష్ణ (అన్ని శాఖలు), ప్రధానోపాధ్యాయులు రాజీరెడ్డి (మార్కండేయ కాలనీ), సత్యనారాయణ (మారుతి నగర్), సిరాజ్ బేగ్ (ఎన్టిపిసి), శైలజ (అడ్డగుంటపల్లి)లను సంస్థ ప్రతినిధులు అభినందించారు. ఉపాధ్యాయ బృందం కృషిని కూడా కొనియాడారు.

## తహసీల్దార్‌గా దత్తు ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**జూలపల్లి,ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల తహసీల్దార్ గా బీరుకూరి దత్తు ప్రసాద్ నియమిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు.ఈయన ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించి,జూలపల్లి తహసిల్దార్‌గా మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సిరిపురం గిరి జగిత్యాల జిల్లా కు బదిలీ చేశారు.వీరి ఇరువురిని అధికారులు స్థానిక నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## చెరువుల పునరుద్ధరణకు పనుల ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**ఎన్టీపీసీ,ప్రభాతవార్త:**

రామగుండం నగర పాలక సంస్థ 2వ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, మల్కాపూర్ చెరువుల పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. సుమారు నాలుగు కోట్ల 23 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో చెరువు శుద్ధి, గట్టుల బలపరచడం, నీటి నిల్వ సామర్థ్య పెంపు, పరిసర ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక చర్యలు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల పునరుద్ధరణతో భూగర్భ జలాల మట్టం పెరిగి తాగునీటి సమస్య కొంతవరకు తగ్గుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు చెరువుల సంరక్షణ అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ



మేయర్ పాతిపల్లి ఎల్లయ్య, 3వ డివిజన్ కార్పొరేటర్ వడ్లూరి రవి, 2వ డివిజన్ కార్పొరేటర్ వెంగళ బాబు, మాజీ కార్పొరేటర్ వెంగళ బాపు పద్మలతతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## భూమిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత

### -పరిపాలన అధికారి బండి ప్రకాష్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భూమిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ అన్నారు. మంగళ వారం జాతీయ ఎర్త్ డే సంద ర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నేషనల్ గ్రీన్ క్రాప్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్తంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ అవగాహన పోస్టర్‌ను బండి ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి ప్రకాష్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రవీందర్, జిల్లా పరీక్షల అధికారి హనుమంతు, జి.సి.డి.ఓ అధికారి కవిత, నేషనల్ గ్రీన్ క్రాప్స్ జిల్లా కోఆర్డినేటర్ గూళ్ల అంజన్ కుమార్ పాల్గొన్నారు.



## ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలోని సుగ్లంపల్లి సింగిల్ విండో కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ వడ్లను అమ్ముకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతను పాటిస్తూ, తక్షణమే చెల్లింపులు జరగే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు.రైతులకు అవసరమైన మద్దతు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, మధ్యవర్తుల సమస్యలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైతులు ప్రభుత్వంపై నమ్మకం ఉంచి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వేణు, డీఎస్ఓ శ్రీమల, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కౌన్సిలర్లు,గాజుల రాజమల్లు,ఊట్ల వరప్రదీప్, ఈర్ల స్వరూప శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాసద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని అర్హులైన నిరుద్యోగులు ఏప్రిల్ 25న నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు కోరారు. మంగళవారం పెద్దపల్లిలో ఆయన మాట్లాడుతూ, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో మెడ్ ప్లస్ కంపెనీలో వివిధ ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళా ద్వారా మొత్తం 110 పోస్టులను (ఫార్మాసిస్టు40, ఆడిట్ అసిస్టెంట్50, సెక్యూరిటీ గార్డు20) భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. శనివారం ఉదయం 11 గంటలకే అభ్యర్థులు కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఉపాధి కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు. అర్హత గల వారు తమ విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని తిరుపతి రావు పిలుపునిచ్చారు. ప్రైవేట్ రంగంలో స్థిరపడాలనుకునే వారికి ఈ జాబ్ మేళా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన వివరించారు.

# పవన్ కళ్యాణ్ కోలుకోవాలనికొండగట్టులో జనసేన శ్రేణుల పూజలు

మల్యాల,/ ప్రభాతవా

జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి కొద్ది రోజుల క్రితం జరిగిన సైనటిస్ సర్జరీ నుండి త్వరగా కోలుకొని తిరిగి నిలకడమైన ఆరోగ్యంతో, ప్రజా క్షేత్రంలో అడుగేట్టలని కోరుకుంటూ మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో చొప్పదండి నియోజకవర్గ సీనియర్ నాయకులు మొగిలిపాలెం రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతూ చివరి కష్టం తీర్చే వరకు విశ్రాంతి లేని విధి నిర్వహణలను తలపెట్టారని,



వారి ఆరోగ్యం కంటే కూడ ప్రజల కష్టాలు తీర్చడమే మొదటి కర్తవ్యం బలంగా నమ్మే పవన్ కళ్యాణ్ లాంటి ప్రజా నాయకులను ఇప్పటి వరకు ప్రజాక్షేత్రంలో చూడలేద ని అన్నారు ,త్వరలోనే ఆయన ఆరోగ్యం మెరుగుపడి ద్వ మరింత శక్తివంతంగా, నూతనో త్తేజంతో ప్రజాక్షేత్రంలో అడుగెట్టి ఇంతకు మునుపటి కంటే రెట్టింపు వేగంతో ప్రజలతో మమేకం కావాలని ఈ సందర్భంగా శ్రీ స్వామి వారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు, అనంతరం తెలంగాణ రాష్ట్ర యువత ఆడ్ హాక్ కమిటీ సభ్యులు సాయికృష్ణ మాట్లాడుతూ ఏపీ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ సర్జరీ చేసుకొని కూడా విశ్రాంతి సమయంలో టెలి కాన్ఫరెన్స్ ల ద్వారా పాలన చేస్తున్నారని ఇది నిబద్ధతకు నిదర్శనం అని తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో కోట్ల గుండెల్లో ఆరాధ్య దైవ స్థానాన్ని నింపుకున్న ప్రజల నాయకుడు పవన్ కళ్యాణ్ అతి త్వరలో మళ్ళీ ప్రజాక్షేత్రంలో పూర్తి ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని కొండగట్టు అంజన్నను రెండు తెలుగు రాష్ట్రాల జనసేన పార్టీ నాయకుల తరపున ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు

## అంజన్న ఆలయంలో జనసేన సేవలకు రెడీ!

మల్యాల/ ప్రభాతవార్త

కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయంలో సేవలందించేందుకుగాను జనసేన పార్టీ శ్రేణులు ప్రతి నెలలో ఒకరోజు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు అడుగుపెట్టబోతున్నారు, మంగళవారం కొండగట్టు ఆలయంలో పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని పూజలు చేసిన జనసేన శ్రేణులు అనంతరం ఆలయ ఈవో అంజనారెడ్డిని కలిసి ఆలయ అభివృద్ధి ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాల విరమణ మండపం,99 గదుల నిర్మాణానికి సంబంధించిన పనులపై చర్చించారు, ఈ సందర్భంగా జన సేన నియోజకవర్గ నాయకులు మొగిలిపాలెం రమేష్ ఆధ్వర్యంలో ఈవో ను కలిసి భక్తుల కు సౌకర్యాలు ,అభివృద్ధి, పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసిన కార్యక్రమాల పురోగతిపై కులంకషంగా మాట్లాడారు, కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నెలలో ఒకసారి పరిశుభ్రత దినోత్సవం గా జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేవలు అందిస్తామని పేర్కొన్నారు, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికై సైనికుల్లా పనిచేస్తామని పేర్కొన్నారు,



ఇందుకు ఆలయం తరఫున అన్ని సహకారాలు అందిస్తామని ఈవో అంజన రెడ్డి తెలిపారు, కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జి పడకుండా నర్సింగ్ బాబు దూడం శ్రీనాథ్ జగదీశ్వర్ రెడ్డి షబ్బీర్ అఖిల్ శ్రీకాంత్ రాజు శ్రీనివాస్ లక్ష్మణ్ సాగర్ రమేష్ సాయి సాయి కృష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం గొల్లపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం కోరారు, రబీ సీజన్ వరి పంటలు కోతలు పూర్తయ్యాయని రైతులు ధాన్యాన్ని ఇప్పటికే సెంటర్ లోకి తరలించారని ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ఆయన కోరారు, వాతావరణ మార్పులు వల్ల రైతులు కేంద్రాలకు తరలించిన ధాన్యం కుప్పల వద్ద ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం వెంటనే సెంటర్ లను తెరిచి కొనుగోలు ప్రారంభించాలని సర్పంచ్ మల్లేశం కోరారు

## మల్లవరం పాఠశాలకు కలెక్టర్ నుండి అవార్డు

తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలోని మల్లవరం పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యతో కలిసి ప్రధానోపాధ్యాయుడు హరిబాబు, తోటి ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వరరెడ్డి, పి. అనిల్‌కుమార్‌లు అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జిల్లా స్థాయిలోనే అవార్డుకు ఎంపికైంది.

## రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేదు

### కరోనా సమయంలో కూడా కేసీఆర్ ధాన్యం కొనుగోలు చేయించారు:మాజీ ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, అసలు ప్రభుత్వానికి ముందు చూపు లేదని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు. తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో మంగళవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఆర్భాటంగా రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రదాలు ప్రారంభించారు తప్పా ఒక బస్తా కూడా నేటికీ కొనుగోలు చేయలేదని రైతులంటే ప్రభుత్వానికి ఏ మాత్రం అభిమానం లేదని ఆరోపించారు. సివిల్ సప్లై మంత్రి చెప్పేదొకటి, ఆచరించేది మరొకటని వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాకు చెందిన తుమ్మలే ఉన్న రైతులకొరిగిదేమి లేదని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టుకు తుమ్మల మంత్రిగా ఉన్నప్పుడే శంకుస్థాపన చేయించి నేడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న తుమ్మల కేసీఆర్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ధాన్యం కొనుగోలుతోపాటు మొక్కజొన్న రైతుల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఈ నెల 24న రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, దొడ్డా శ్రీను, డి. వెంకట లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, షేక్ ఈసుబ్, తూము శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, కోడూరి వీరకృష్ణ, కేతినేని చలపతిరావు, పద్దం కోటిరెడ్డి, వనిగండ్ల అశోక్, ఆర్య పాల్గొన్నారు.




## తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం తహసిల్దారుగా జి శ్రీనివాస్ నియమితులయ్యారు,కాగా ఈనెల 9న బదిలీపై వచ్చి మల్యాల తహసిల్దార్ బాధ్యతలు నిర్వహించిన కిరణ్ కుమార్ ను జిల్లాల బదిలీలో భాగంగా నిజామాబాద్ కు బదిలీ అయ్యారు, దీంతో కథలాపూర్ మండలం నుండి బదిలీ అయిన శ్రీనివాస్ కు మల్యాల తహసిల్దార్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి, ఈ మేరకు ఆయన మంగళవారం మల్యాల లో బాధ్యతలను చేపట్టారు,

## కొండగట్టు అంజన్న ఆలయంలో ఉద్యోగుల అంతర్గత బదిలీలు

మల్యాల/ ప్రభాతవార్త



రంగా పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మంగళవారం ఆలయ ఈవో అంజనా రెడ్డి అంతర్గత బదిలీలకు శ్రీకారం చుట్టారు, ఈ మేరకు,ఆలయ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న సునీల్ కుమార్ కు పరిపాలన విభాగము, లీగల్, లీజులు, లైసెన్సులు, కోర్టు కేసులు, భూములు, ప్రసాదము, అకౌంట్స్, మనీవాల్యూ, ఇంజనీరింగ్, సిబ్బంది విధి నిర్వహణ, బుకింగ్ కౌంటర్స్, దేవాలయ విభాగములు పరిపాలన విభాగము ల పర్యవేక్షణ బాధ్యతలు,చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ కు సూపరెండేంట్ ప్రమోషన్ కల్పిస్తూ దేవాలయ పర్యవేక్షకులు, వీఆర్వో సానిటేషన్, గదుల విచారణ కార్యాలయము, సబ్ టెంపుల్స్, కళ్యాణ కట్ట నిర్వహణ మరియు హోంగార్డు, సెక్యూరిటీ గార్డు విధుల పర్యవేక్షణ మరియు వాహన పూజల విధులకు బదిలీ, యాదగిరిగుట్ట నుండి బదిలీ పై వచ్చిన పవన్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ నకు పరిపాలన విభాగం మరియు అకౌంట్స్ విభాగ నిర్వహణ,టి. ధర్మేంధర్ జూనియర్ అసిస్టెంట్ కు ప్రసాదములు,తూమ్ శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ నకు దేవాలయ ఇన్స్పెక్టర్ గా టి. అశోక్ రికార్డు అసిస్టెంట్ నకు దేవాలయము నందు అన్నదానము విరాళము సేకరణ.కె. రాము రికార్డు అసిస్టెంట్ కు మనీవాల్యూ, స్టేషనరీ మరియు రికార్డ్స్ నిర్వహణ. బాధ్యతలు అప్పగిస్తూ కొండగట్టు ఆలయ ఈఓ అంజనారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు, ఇదిలా ఉండగాకొండగట్టు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ సూపరెండేంట్ గా ప్రమోషన్ పొందడంతో ఆలయ అర్చక సంఘం తరుపున శాలువకప్పి సన్మానించారు కార్యక్రమంలో ఆలయ స్థానాచారి కపిందర్ అర్చక బృందం పాల్గొన్నారు

## అంగన్వాడి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు



మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలోని ముత్యంపేట ఎస్సీ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు, ఈ సందర్భంగా కేంద్రంలో పోషక విలువలు సంపూర్ణ ఆరోగ్యం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు, గ్రాడ్యుయేషన్ దినోత్సవం కార్యక్రమ సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని ప్రత్యేకంగా అలంకరించి, వేడుకలను ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శోభ రాణి, వార్డ్ మెంబర్ లావణ్య, కేంద్ర పరిధిలోని లబ్ధిదారులు పాల్గొన్నారు

# మహిళ వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకించడం ప్రజాస్వామ్య విరుద్ధం

ప్రభాత వార్త కోనరావుపేట:

మహిళా వ్యతిరేక బిల్లును వ్యతిరేకించడంప్రజాస్వామ్య విరుద్ధమని రాష్ట్ర అధికార ప్రతినిధిడాక్టర్ చెన్నమనేని వికాస్ బాబు అన్నారు మంగళవారం కోనరావుపేట మండలకేంద్రంలోవిలేకరులసమావేశం లో మాట్లాడుతూ మహిళలకు ద్రోహంఈ కీలక బిల్లులను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, టీఎంసీ, డీఎంకే పార్టీలు దేశ జనాభాలో సగభాగమైన మహిళలను నిలువునా వంచించాయి. వారి వైఖరితో మహిళా వ్యతిరేక మనస్తత్వం మరోసారిబహిర్గతమైంది. ప్రజాస్వామ్య విరుద్ధం, పార్లమెంటులో ప్రతిపక్ష కూటమి ప్రదర్శించిన సిగ్గుచేటైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రవర్తనను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రధాని మోదీ ఆకాంక్ష, విధాన నిర్ణయాల్లో మహిళలకుభాగస్వామ్యం కల్పించడం ఎవరిచ్చిన ఉపకారం కాదని, అది వారి సహజ సిద్ధమైన హక్కు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక బిల్లును అడ్డుకున్న వారు రాబోయే ఎన్నికల్లో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదు. భారత మహిళల ఆశయాల రెక్కలను కత్తిరించాయని విమర్శించారుఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, శివగలపల్లి ఉప సర్పంచ్ పుట్ట లావణ్య, వార్డు సభ్యులు అరె



రేణుక, ధర్మారం వార్డు సభ్యులు పొన్నం లక్ష్మీ, డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం, మహిళా మోర్చా కొనరావుపేట అధ్యక్షురాలు తీగల జయశ్రీ, గొట్టే మల్లీశ్వరి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, బీజేపీ ఉప అధ్యక్షులు చింతల పరుశురాం, చీకటి మధు, శక్తి కేంద్ర ఇంచార్జు నిజామాబాదు దుర్గంతిరుపతి, మరియు దుర్ల లక్ష్మీ, నాయకులు జింక వెంకట , వెలిశాల రవీందర్, మోతుకు మోహన్, తీగల రవీందర్ గౌడ్ , వామన్ పిల్లి వెంకటి, చల్ల జితేందర్ రెడ్డి, కదర్ల వికాస్, డాక్టర్ మల్లేశం, దుర్ల శంకర్, ఆకుల నాగరాజు, బాలరాజు , సుధాగొని సాయి గౌడ్, ముష్కెం, శ్రీనివాస్ గౌడ్ బట్టు నవీన్, పాలకుర్తి శ్రీను, తాళ్ల పెల్లి సుమన్, గణేష్, మల్లవేణి విజయ్, అక్కమల్ల శంకర్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చెక్కపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

### రైతులకు మద్దతు ధరతో భరోసా

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునే వీలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ప్రారంభించారు. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు మద్దతు ధర కల్పిస్తూ పారదర్శకంగా కొనుగోలు చేపడుతోందని తెలిపారు. గ్రేడ్ఏ రకానికి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. రైతులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి విక్రయించవచ్చని సూచించారు. మండల రెవెన్యూ అధికారి అబూబకర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కనికరపు రాకెష్ కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షిస్తూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. చెక్కపల్లి గ్రామ సర్పంచ్ అడ్డిక లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వల్ల రైతులకు రవాణా, తూకం, చెల్లింపుల విషయంలో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ఉప సర్పంచ్ కడాసు అనిల్, వార్డు సభ్యులు, రైతులు, యువకులు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు బాధ్యతలను స్పష్టంగా విభజించినట్లు తెలిపారు. తూకం, నమోదు, రికార్డు నిర్వహణ, రైతులకు మార్గదర్శకత వంటి పనులు ప్రత్యేక సిబ్బంది ద్వారా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు సోయినేని కర్నాకర్, సంగ స్వామి యాదవ్, లక్ష్మణ్, నల్ల తిరుపతి రెడ్డి, ఎడపల్లి విష్ణు తదితరులు పాల్గొని తమ సహకారం అందించారు. కొనుగోలు కేంద్రంలో తాగునీరు, తాత్కాలిక నిల్వ, తూకం యంత్రాలు వంటి సౌకర్యాలు కల్పించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ధాన్యం తడవకుండా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తీసుకురావాలని సూచించారు.

# వేములవాడ వార్త

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేం ద్రంలో కస్తూర్బా పాఠశాలను మంగళ వారం చందుర్తి ఎం పీడీవో రాద ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సం దర్భంగా పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులను, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీ లించారు, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కల్పన ఉన్నారు.

## హిందూ సమ్మేళనం విజయానికి ఫాజుల్ నగర్‌లో ఐక్య సంకల్పం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ గ్రామంలో జరగనున్న భారీ హిందూ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గ్రామంలోని అభయాంజనేయ ఆలయ ప్రాంగణంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో కూడిన హిందూ బాంధవులు ఐకమత్యాన్ని ప్రదర్శిస్తూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ నాయకుడు పుల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ లిఖిత శేఖర్, ఉప సర్పంచ్ పోగుల రాకేష్, డాక్టర్ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ జక్కుల తిరుపతి, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమ్మేళనం నిర్వహణలో వట్టెంల ఉప మండలం పరిధిలోని నమిలిగుండపల్లి, నూకలమర్రి, వట్టెంల, వెంకటాంపల్లి, ఫాజుల్ నగర్ గ్రామాల కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, సాంప్రదాయ విలువల పరిరక్షణ, సమాజంలో ఐక్యత పెంపొందించే లక్ష్యంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసే భక్తులకు స్వామీజీ చేతుల మీదుగా శక్తిపీఠం అమ్మవారి బొట్టు మరియు రుద్రాక్షలను ప్రసాదంగా అందజేయనున్నట్లు వివరించారు. భక్తుల సౌకర్యార్థం సమ్మేళనం అనంతరం విశాలమైన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చత్రపతి శివాజీ సమ్మేళన సమితి ఫాజుల్ నగర్ ప్రతినిధులు గ్రామస్తులు మాత్రమే కాకుండా పరిసర గ్రామాల ప్రజలు సైతం తమ కుటుంబ సభ్యులతో హాజరై ఈ ధార్మిక మహాసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వివిధ గ్రామాల హిందూ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు విస్తృతంగా పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

## పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి

చందుర్తి ప్రభాతవార్త

రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, చందుర్తి మండ లంలోమూడపల్లి, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, రామన్నపేట గ్రామా లలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి ప్రారంభిం చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులు బాగుపడాలని ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ మద్దతు ధర ఇస్తున్నారన్నారు.



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, సర్పంచులు చిలక మల్లేశ్వరి అంజిబాబు, మరాటి మల్లి క్, పోతరాజు భారతి నగేష్, శంకర్, నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, ఇందూరి మధు, ఈసరి శ్రీనివాస్, శంకరయ్య, గోట్టే ప్రభాకర్, కరీం, ఐకెపి ఎపిఎం కళ్యాణి రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

చందుర్తి, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు సునీత రాణి, వంగ తిరుపతిలు అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో మంగళవారం 2026-27 విద్యా సంవత్స రానికి విద్యార్థుల నమోదు కోసం ఎంపీపీఎస్, జెడ్పి హెచ్ఎస్ ఉపాధ్యాయుల బృందం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వివరించారు. బడి ఈడు పిల్లలను, ప్రైవేట్ స్కూళ్లకు వెళ్ళే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అసినిపర్తి శోభా రాణి సుధాకర్ ఉప సర్పంచ్ జలంధర్, వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు లక్షీ ్మనా రాయణ, కృష్ణ చైతన్య చైతన్య గౌడ్, శ్రీలత విద్యార్థులు



## ఘనంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ప్రభాతవార్త కోనరావుపేట:

కొనరావుపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు అనంతరం రేణుక జమదగ్ని అమ్మ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్కెట్ చైర్మన్ క చ్చకాయలు ఎల్లయ్య సర్పంచ్ కాశీరాం మాజీ జెడ్పిటిసి శ్రీ కుమార్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ రావు బిజెపి మండలాధ్యక్షుడు బాలాజీ రాష్ట్ర నాయకులు రామచంద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ భాష మార్కెట్ డైరెక్టర్లు వివిధ పార్టీ నాయకులు గౌడ సంఘం నాయకులు నేరళ్ల నారాయణ గౌడ్ అబ్బసాని శంకర్ గౌడ్ అబ్బసాని రాములు తదితరులు పాల్గొన్నారు



మంథని వార్త

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాత్తవార్త:

రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్, గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగుళూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఖానాపూర్, ఎక్లాస్ పూర్ కొనుగోలు కేంద్రాలను సర్పంచులు ఆర్ల నాగరాజు, కనవేన కొమురయ్య, సంగెం అరుణగట్టయ్య, బొద్దు రజిత శ్రీనివాస్ లు ప్రారంభించారు. అనంతరం లక్కేపూర్, తోట గోపయ్యపల్లి, గుమ్మునూర్, గాజులపల్లి, మైదుపల్లి కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. నస్తూరుపల్లి లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి తో పాటు కౌన్సిలర్లు హమాలీ,సంఘం నాయకులు, సంఘ సిబ్బంది,పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి భారీగా హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల ప్రజలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చూపిస్తున్న విశ్వాసం తమకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.అలాగే మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా సోదరమణులు, యూత్ కాంగ్రెస్ సోదరులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి పోలీస్ శాఖ సిబ్బందికి ,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమన్వయం, క్రమశిక్షణ వల్ల కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని అభినందించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్

మంథని రూరల్ ప్రభాతవార్త :

రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ అన్నారు. మంథని మండలం లక్కేపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ సర్పంచ్ పంతంగి లక్ష్మి శ్రీనివాస్, తో కలిసి ప్రారంభించగా. తోట గోపయ్యపల్లి కేంద్రాన్ని సర్పంచ్ దొబ్బల రమేష్, గాజులపల్లి కేంద్రాన్ని కారెంగుల సుధాకర్, మైదుపల్లి కేంద్రాన్ని పంతంగి లక్మన్, గుమ్నూర్ కేంద్రాన్ని ఉప సర్పంచ్ నక్క కుమార్ లు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్



కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ఏ గ్రేడుకు 2389, సాధారణ రకానికి రూ.2369 ధరను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, మాజీ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# సర్కారు దవాఖానాలో ప్రాణం పోసుకున్న అద్భుతం

## -మృత్యువును జయించిన పసికందు..

## -వైద్యుల ఘనతకు సలాం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తమ అసాధారణ నైపుణ్యంతో ఒక పసికందుకు పునర్జన్మ ప్రసాదించారు. కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన గర్భిణి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించగా, నెలలు నిండకుండానే ఒక బాబు జన్మించాడు. ఆ శిశువుకు నెలలు నిండకపోవడంతో 'రెసిపిరేటరీ డిస్ట్రెస్ సింద్రోమ' అనే ప్రాణాంతక శ్వాసకోశ వ్యాధి సోకింది. పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నప్పటికీ, డాక్టర్ సిరిచందన తక్షణమే స్పందించి సూపరింటెండెంట్ అనుమతితో బాబు తల్లిదండ్రులకు ఉన్న రిస్క్ గురించి అర్థమయ్యేలా వివరించి, అత్యాధునికమైన 'ఇన్సూర' పద్ధతి ద్వారా ఊపిరితిత్తుల్లోకి ట్యూబ్ వేసి, 'సర్ఫెక్టాంట' అనే అత్యంత ఖరీదైన ఇంజెక్షన్‌ను అందించారు. మన జిల్లాలోనే ప్రప్రథమంగా చేపట్టిన ఈ అరుదైన వైద్య ప్రక్రియ విజయవంతం కావడంతో బాబు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన పిల్లల వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సం దర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభు త్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం, 2 డి ఎకో, లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ వంటి హైటెక్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో సేవలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను లేదా ఆర్ ఎం ఓ ను, నర్సింగ్ సూపరింటెండెంట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. శానిటేషన్ లేదా వాష్ రూమ్ శుభ్రత పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, కంప్లైంట్ బాక్సులో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు ఉచితమని, ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, రోగుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని డాక్టర్ కె. శ్రీధర్ స్పష్టం చేశారు. పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ వాసుదేవా రెడ్డి పాల్గొన్నారు.



# వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం సంతోషకరం

## -మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో సంతోషకరమైన మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారంగాంధీ చౌక్ లో ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమములో పాల్గొని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు.స్థానిక గాంధీ చౌక్‌లో గత కొద్ది రోజుల నుండి మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని నిర్వ హిస్తున్నారు ఈ సందర్భంగా కార్యక్రమంలో రహదారులపై వెళ్లే ప్రయా ణికులు, కార్మికులు, వృద్ధులకు, ప్రజలకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు ఉపశ మనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విద్యతోపాటు సాంస్కృతి క సాంప్రదాయాలు ముఖ్యం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యతో పాటు సంస్కృతిక సంప్రదాయాలు ముఖ్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంశ్రీ సరస్వతి విద్యాపీఠం వారి గీత విద్యాలయం ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ .ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య తో పాటు మన భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు బోధన లో సరస్వతి విద్యాపీఠం ముందుంటుంది.చదువుతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలు,దేశ భక్తి కూడా చాలా ముఖ్యం.గతంలో గీతా విద్యాలయం లో చదవటానికి నాకు సీటు దొరకని పరిస్థితి..నేడు తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమం లో విద్యా బోధన చేయటం అభినందనీయం ...గీత విద్యాలయం సమస్య పరిష్కారానికి ,పాఠశాల అభివృద్ధి కి నా వంతుగా కృషి చేస్తా...తల్లిదండ్రులు,గురువులు విద్యార్థులు ప్రవర్తన,చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడాలని...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్ ద్వారా అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.మన దేశ ఐక్యత ను విడగొట్టడానికి పొరుగు దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయి అని దేశ భక్తి తో అందరం కలిసి కట్టుగా ఉండాలని ,మన దేశ సంస్కృతి సంప్రదాయాలు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డీ ఈ ఓ రాము,సేవా భారతి చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ డా.వేద ప్రకాష్,కౌన్సిలర్ ప్రశాంత్, రావు,ప్రెసిడెంట్ చింత రమేష్,డా.శంకర్,నరేందర్ రావు ,జిడిగే పురుషోత్తం,రేణుక,గిరిజ, ప్రధాన ఉపాధ్యాయులు శివ కుమార్,అశోక్ రావు,లక్ష్మణ్ రావు,అరుణ్,చందా పృథ్వీ,ఆరుముల్ల పవన్,గంగాధర్,మహిపాల్ రెడ్డి,ప్రసాద్ రావు, గాదె సంతోష్,మల్హాల్ రావు, దేవయ్య,సముద్రాల తిరుపతి,నాయకులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా కోటేశ్వర స్వామి కళ్యాణం

## -తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్ ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలంలోని కోటిలింగాలలో శ్రీ కోటేశ్వర స్వామి కళ్యాణమును వేద పండితుల సమక్షంలో మంగళవారం ఘనంగా, నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరైనారు స్వామివార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు తీసుకువచ్చారు , మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఆలయ పూజారులు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు ,ఆలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు , రాబోయే గోదావరి పుష్కరాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు కళ్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసా ద వితరణ, మణికంఠ వైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ ఛైర్మన్ పూదరి రమేష్ స్థానిక సర్పంచ్ పరస కోటయ్య ఆలయ పూజారులు నాగరాజ్ శర్మ సంజీవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# ఆదిశంకరాచార్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త:

ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళవారం శంకరాచార్య జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా శంకర మఠంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆది శంకరాచార్య నాలుగు శక్తి పీఠాలను స్థాపించారని తెలిపారు. ధర్మ ప్రచార జ్ఞాన వ్యాప్తిని లక్ష్యంగా చేసుకున్న ఈ మఠాల స్థాపన తర్వాతే చార్ధామ్ యాత్ర సంప్రదాయం ప్రాచుర్యంలోకి వచ్చిందని అన్నారు. 8 ఏళ్ల ప్రాయంలోనే అద్భుతమైన మేధస్సుతో వేదాలను పూర్తిగా అవగాహన చేసుకున్న ఆది శంకరాచార్య జయంతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. జ్ఞాన సూర్యుడిగా ప్రసిద్ధి చెందిన శంకరాచార్యుల ఆలోచనలు శతాబ్దాలుగా ఆధ్యాత్మిక చింతనపై చెరగని ముద్ర వేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆది శంకరాచార్య జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.



# తుదిశ్వాస విడిచిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం

## మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

## రూ.5 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు

## చొరవ చూపిన జి. చిన్నారెడ్డి, ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




దుబాయి నుంచి కోమా (అపస్మారక స్థితి) లో తెలంగాణకు తరలింపబడి, చికిత్స పొందుతూ పదిరోజులు మృత్యువుతో పోరాడి మాతృభూమిపై తుదిశ్వాస విడిచిన జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం, పొలాస గ్రామానికి చెందిన ఆరెల్లి గంగారాజం అనే గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. సీఎం ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్, ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్ లు మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ లో మృతుడి భార్య ఆరెల్లి రాజవ్వకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఆరెల్లి గంగారాజం (61) కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై, 2025 నవంబర్ 12న దుబాయిలోని ఆస్టర్ హాస్పిటల్‌లో కోమా స్థితిలో చేర్చబడ్డారు. మెరుగైన చికిత్స కోసం డిసెంబర్ 14న హైదరాబాద్‌కు తరలించి, నిమ్స్‌లో చేర్చారు. అనంతరం రీహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొంది, చివరకు జగిత్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డిసెంబర్ 24న మరణించారు. జి.ఓ. నెం.216 ప్రకారం గల్ఫ్ దేశాల్లో మరణించిన వలస కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేస్తోంది. అయితే ఈ కేసులో మరణం భారత్‌లో చోటుచేసుకోవడంతో, 'మరణ స్థలం గల్ఫ్ దేశం అయి ఉండాలి' అనే సాంకేతిక నిబంధన కారణంగా ఆర్థిక సహాయం పొందడంలో ఆటంకం ఏర్పడగా... సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెల్లించి కుటుంబాన్ని ఆదుకున్నారు. మానవతా దృక్పథంతో ప్రత్యేక కేసుగా పరిగణించి ..5 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని మృతుడి భార్య రాజవ్వ, కుమారుడు జలంధర్ మార్చి 31న హైదరాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహించిన "సీఎం ప్రవాసీ ప్రజావాణి" కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. మాకునూరి సంజయ్ కుమార్‌కు దరఖాస్తు ప్రతిని పంపించారు. అదే సమయంలో ప్రవాసీ ప్రజావాణి హెల్ప్ డెస్క్ ను సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణల దృష్టికి ఈ సమస్య వచ్చింది. గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. ప్రత్యేక కేసుగా పరిగణించి గల్ఫ్ ఎక్స్ గ్రేషియా మంజూరును పరిశీలించాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి. శేషాద్రి ని కోరుతూ డా. జి. చిన్నారెడ్డి దరఖాస్తుపై ఎండార్స్ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులుతో ఫోన్ లో చర్చించి, ప్రభుత్వానికి డి.ఓ. లేఖ రాశారు. మృతుడి భార్య రాజవ్వ, కుమారుడు జలంధర్ లు ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి తో పాటు సెక్రటేరియట్ కు వెళ్లి సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు ను కలిసి ఆర్థిక సహాయం చెక్కు విడుదలలో కీలకంగా వ్యవహరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పేషెంట్ ను దుబాయి నుంచి స్వదేశానికి తరలించడం నుండి అన్ని రకాలుగా సహకరించిన జీఏడీ ఎన్నారై సెల్ సెక్షన్ ఆఫీసర్ కంచర్ల శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ సమీనా బేగం, పి. రాజీవ్ కుమార్ లను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గల్ఫ్ కార్మిక కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా. మాకునూరి సంజయ్ కుమార్, అధికార యంత్రాంగానికి పొలాస సర్పంచ్ మిల్కూరి శంకరయ్య, డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య లు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈత సరదా విషాదంగా మారకూడదు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు, యువకులు ఈత నేర్చుకోవడానికి చెరువులు ,కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.




# వైభవంగా శ్రీ శంకరాచార్య జయంతి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు శ్రీ ఆదిశంకరాచార్యులు, శారద దేవికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అష్టోత్తరం పూజ, మన్యసూక్తం, దుర్గా సూక్తం, పంచోపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏది చెప్తే అది రాస్తారా..

# వ్యాఖ్యలపై విలేకరుల ఆగ్రహం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని మల్లన్నపేట ఉపసర్పంచ్ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఇటీవల జరిగిన మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్ష ఎన్నికల సందర్భంలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, "ఏది చెప్తే అది రాస్తారా?" అంటూ మండ్నల లోని ఓ గ్రామ ఉప సర్పంచ్ పత్రికా విలేకరులను ఉద్దేశించి చేసిన సోషల్ మీడియా లో చేసిన పోస్టుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ, సమాజానికి నిజాలు తెలియజేయడం తమ బాధ్యత అని, ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా వాస్తవాలను ప్రజలకు చేరవేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషించటంతో నాల్గవ స్థంభమని, మీడియా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు జర్నలిస్టుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. సంబంధిత ఉపసర్పంచ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జూనియర్ అసిస్టెంట్‌కు ఘన వీడ్కోలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్తత దేవాలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మినరసింహా స్వామి దేవస్థానంలో 17 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా సేవలందించిన జూనియర్ అసిస్టెంట్ జన్మంచి లక్ష్మిరాజం బదిలీపై జగిత్యాల జిల్లా పెంబట్లలోని శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి ఆయనకు బదిలీ ఉత్తర్వులు అందజేసి, స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ తరుపున అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.వంశీ మోహన్ సమక్షంలో ఆలయ సిబ్బంది లక్ష్మి రాజంను కండువాతో సత్కరించి, ఆయన సుదీర్ఘ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భాస్కర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రఘునందన్, ఏఈఓ శ్రవణ్ కుమార్, జయకుమారి, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నరేందర్, రాజు, పూజిత, శివ, సాయి తదితరులున్నారు.

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

▸జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

▸సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్ల శిక్షణ శిబిరం పరిశీలన

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

జనగణన 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్ ) పై సూపర్ వైజర్లు , ఎన్యూమరేటర్లకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆఖరి రోజు శిక్షణ కొనసాగుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. ప్రతి



కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల 26 వ తేదీన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఛార్జ్ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మహేష్ కుమార్,భూపాల్ రెడ్డి ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీని సందర్శించిన జడ్జి గణేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన బాలిక కుటుంబాన్ని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ పరామర్శించారు. బాధిత కుటుంబం పనిచేస్తున్న ఇటుక బట్టీకి వెళ్లి, ఘటనకు సంబంధించిన వివరాలను బాలిక తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇటుక బట్టీలలో కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను జడ్జి స్వయంగా పరిశీలించారు. కార్మికుల కుటుంబాలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఇటుక బట్టీ యజమానికి సూచించారు.బాధిత కుటుంబానికి న్యాయసేవాధికార సంస్థ ద్వారా తగు సహాయం అందించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి నివేదికను జిల్లా జడ్జికి పంపించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, ఏజీపీ దూడం ఆంజనేయులు సహా పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ సర్కార్ భరోసా... ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

## మక్కల రైతులకు ప్రభుత్వ విప్ విజయరమణ రావు హామీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రైతులకు కాంగ్రెస్ సర్కార్ భరోసాగా ఉంటుందని... రైతు పండించే ప్రతి గింజనూ కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో మక్కల కొనుగోలు కేంద్రంతో పాటు సింగిల్ విండో సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్, స్థానిక అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ అధికారులతో కలిసి మార్కెట్ యార్డులో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న కూరగాయల మార్కెట్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులెవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మక్కలు, వరి పండించిన ప్రతి రైతు నుంచి మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. గత బీఆరఎస్ ప్రభుత్వం ధాన్యం కటింగ్ పేరుతో 15 నుండి 20 కిలోల వరకు కోత విధించి రైతులను దోపిడీ చేసిందని, తమ ప్రభుత్వంలో ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా ఐదు పసళ్ళు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వేసంగి పంటను కొనుగోలు చేసి



బాయిల్డ్ రైస్ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రికి విన్నవించామని విజయరమణ రావు వివరించారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 15 శాతం, మక్కలకు 14 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని కోరారు. వడగళ్ల వానలు వచ్చినా ధాన్యం తడవకుండా గన్ని సంచులు, కవర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్లలో ధాన్యం ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, డీసీఓ శ్రీమాల, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మార్కెట్ చైర్మన్ కూర మల్లా రెడ్డి, డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము సుధాకర్, ఈర్ల స్వరూప, పూదరి మహేందర్, కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలతో ప్రజల సంతృప్తి

## -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



బిఆర్ఎస్ హయంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి చెందారని, వారి ప్రయోజనం కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్లు మార్చినా పర్వాలేదు కానీ, పథకాలు ఆపకండని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు, వికలాంగులకు 12 ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన 461 మంది లబ్ధిదారులకు 4,61,53,473 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల భవిష్యత్తు కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు, ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్లు అందించి పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున సహాయం చేసినట్లు గుర్తు చేశారు. అలాంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. అలాగే హుజురాబాద్‌లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజలతో కలిసి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ఆటోలు, ట్రై సైకిళ్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, రాష్ట్ర వికలాంగుల శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్య, డిడబ్ల్యూఓ సరస్వతి, తహశీల్దార్ జక్కని నరేందర్, సిడిపిఓ మరాఠీ సుగుణ, నర్మద, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేద ప్రజలకు న్యాయం

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:

ప్రజా పాలనలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని,పేద ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంతోనే మేలు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం రైతు వేదికలో అర్హులైన 90 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్షి ్మ చెక్కులను మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళ లాగా పని చేస్తుందని తెలిపారు..పేద ప్రజలకు కేవలం ఇందిరమ్మ రాజ్యంలో మాత్రమే సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.. గతంలో ఇందిరాగాంధీ దేశంలో అనేక పేద ప్రజలకు ఉపయోగ పడే పనులను ప్రారంభించారని అన్నారు..ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన వెంటనే ఆడవారికి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందనీ రాష్ట్రంలో ఇప్పటి 10వేల కోట్ల ఆర్టీసీ ఉచిత ప్రయాణాలు జరిగాయని పేర్కొన్నారు..200 యూనిట్ల ఉచిత విద్యుత్ సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభం చేసిన ఉచిత విద్యుత్ నేటికి కొనసాగుతుందన్నారు. కొందరు అక్కడ అక్కడ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పోవాలని పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని కానీ ప్రజల




ఆశీర్వాదం లభించి మరో మారు ప్రజా ప్రభుత్వంలో ఏర్పడుతుందని అన్నారు.పేద ప్రజలకు రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ఇళ్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం 5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదన్నారు.. రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వనికి ఆశీర్వాదలు అందజేయాలని సూచించారు..రాజన్న ఆలయాన్ని 150 కోట్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విస్తరణ అబివృద్ధి చేస్తున్నాం అన్నారు.. రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని పేర్కొన్నారు..త్వరలోనే ఆశిరెడ్డి పల్లి కొచ్చేరువు కు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, స్థానిక సర్పంచి పులి సత్యం తాసిల్దార్ భూపతి, ఎంపీడీవో రాద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# పల్లిమక్తలో పొలంబాట

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించినట్లు సర్పంచ్ జిన్నా అనూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం బాట కార్యక్రమంలో




భాగంగా రైతుల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం బాసటగా నిలుస్తుందని అభినందించారు. రైతు క్షేత్రాల వద్దకే అధికారులు వచ్చి రైతు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలు కోసం కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ విద్యుత్ అధికారులు లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం ,లైన్మెన్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ , బి ఆర్ ఎస్ నాయకుడు జిన్న అనిల్, వార్డు సభ్యులు చిద్రవేణి నరేష్, రైతులు రాములు,మల్లేశం, రమేష్,పెద్దయ్య,దేవరాజు లు ఉన్నారు.

# మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో మెప్మా మరియు జిల్లా పరిశ్రమ శాఖ సంయుక్తంగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం జగిత్యాల మున్సిపాలిటీ మెప్మా రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు వారి పరిధిలోని మహిళా సంఘ సభ్యులతో



ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించబడును. ఇట్టి కార్యక్రమంలో మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, మెప్మా రిసోర్స్ పర్సన్ లు డిఎంసి సునీత సి ఓ గంగారాని జిల్లా పరిశ్రమల శాఖ శిక్షణ అధికారి శ్రీనివాస్ మరియు అజయ్ పాల్గొన్నారు